



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 5 ఫిబ్రవరి 2025 | 12 పేజీలు


## స్థానిక సంస్థల ఎన్నికలకు
# సర్వం సిద్ధం

- పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు
- త్వరలో వెలబడనున్న నోటిఫికేషన్
- బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభం
- సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గుర్తుల నిర్ణయం
- రిజర్వేషన్లపై కొరవడిన స్పష్టత ముగిసిన అన్ని పాలకవర్గాల పదవీకాలం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించే అవకాశాలు మెండుగా కనిపించడంతో ఎన్నికల సంఘం కూడా ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటుంది. ఇప్పటికే తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. పోలింగ్ బూతులను సిద్ధంగా ఉంచారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ ప్రారంభమైంది. సర్పంచుల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల నాటికి బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తిస్థాయిలో చేసేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుంది.సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులకు ఏఏ గుర్తులు కేటాయించాలో ఇప్పటికే నిర్ణయించారు. బ్యాలెట్ పత్రాలకు సంబంధించి రంగులను కూడా నిర్ణయించారు. ఫిబ్రవరి చివరి లేదా మార్చిలో ఎన్నికలు జరుగుతాయని బలంగా వాయిస్ వినిపిస్తుంది. 2లో

### ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు
# అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

- భగీరథ పైప్ లైన్ పనులు పర్యవేక్షించిన కలెక్టర్ సత్యప్రసాద్..
- సూర్య కథనానికి స్పందన

సూర్య ఎఫెక్ట్



**సూర్య మెట్‌పల్లి:-**

మిషన్ భగీరథ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించడమే (మిగతా 2లో)



## మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్

- 12 వేల ఇండ్లకు నీటి సరఫరా బంద్
- ఇబ్బందుల్లో ప్రజలు - మరో రెండు రోజులు ఇదే పరిస్థితి

**సూర్య మెట్‌పల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా వాటర్ గ్రిడ్ నుంచి మెట్‌పల్లికి తాగునీటి సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో సుమారు 12 వేల ఇండ్లకు నీటి సరఫరా నిలిచిపోయింది. అర్బన్ కాలనీ నుండి పట్టణం వరకు ఉన్న భగీరథ పైపు లైన్ తరచుగా పగిలి నీరు లీకవడం జరుగుతుంది. దీన్ని గుర్తించిన అధికారులు గత నెల 30వ తేదీ గురువారం ఉదయం నుంచి నీటి సరఫరా బంద్ చేసి రిపేర్లు మొదలు పెట్టారు. రిపేర్లకు ఐదు రోజులు పడుతుందని తెల్పారు. దీంతో పట్టణ ప్రజలకు నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు వాటర్ ప్లాంట్ల నుంచి నీళ్ల క్యాన్లు కొనుక్కోవాల్సి వస్తుంది. మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న అన్ని చోట్లకు ట్యాంకర్ లు రావడం లేదని దీం నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రజలు అంటున్నారు మున్సిపల్ ఏఈ తిరుపతిని వివరణ కోరగా పైపు పగిలిపోయిన మాట వాస్తవమేన ఎప్పుడు రిపేర్లు పూర్తవుతాయో తనకు తెలియదని మిషన్ భగీరథ అధి కారులను అడగాలని తెలిపారు. మిషన్ భగీరథ ఏఈ జ్ఞానేశ్వర్‌ను వివ అడగగా వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అక్కడక్కడ ఉన్న లీకేజీ పైపులను తొలగించి నూతన పైపులు నిర్మిస్తున్నామని త్వరలోనే రిపేర్లు పూర్తి చేయించి సరఫరా పునరుద్ధరిస్తామన్నారు.

### కారు ద్విచక్ర వాహనం ఢీకొని
# మహిళ ఎస్ఐ మృతి



- ద్విచక్రవాహనదారుడు మృతి

**సూర్య గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు వద్ద మంగళవారం తెల్లవారుజామున కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో జగిత్యాల జిల్లా పోలీస్ డీసీఆర్బీలో పని చేస్తున్న ఎస్ఐ శ్వేతతో పాటు ద్విచక్రవాహనంపై ఉన్న బ్యాంకు ఉద్యోగి నరేష్ (28) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు కు చెందినవాడు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని డిబిఎస్ బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వర్తి స్తు న్నాడు. ధర్మారం నుంచి జగిత్యాలకు వస్తు న్న ఎస్ఐ శ్వేత ముందుగా వస్తున్న ద్విచక్ర వాహనం రెండు ఢీకొన్నాయి. ఈ ప్రమా దంలో ఇద్దరు మృతి చెందారు. కారు అతి వేగంగా ఉండటంతో ప్రమాదవ శాత్తు అదుపు తప్పి తర్వాత కారు రోడ్డుకు కిందికి దూసుకెళ్లింది.. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాలను (మిగతా 2లో)

# అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజామున నుండి భక్తులు స్వామివారిని దర్శనానికి క్యూ లైన్‌లో బారులు తీరారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుండా అధికారులు ఏర్పాటు చేశారు.

### జిల్లాలో శిశు మరణాల రేటును
# తగ్గించేందుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో శిశు మరణాల రేటును తగ్గించుటకు వైద్యాధికారులు, వైద్యులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ (మిగతా 2లో)



# స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

ప్రభుత్వం కూడా ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని దృఢ సంకల్పంతో ఉంది. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసింది. అదే సంవత్సరం ఫిబ్రవరి 2 నుంచి గ్రామపంచాయతీలు అన్ని ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. సంవత్సర కాలం నుండి గ్రామాలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. దీంతో తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వము కంకణం కట్టుకుంది. మండల ప్రజా పరిషత్ లకు 2024 జూలై మూడవ తేదీన, జిల్లా ప్రజా పరిషత్లకు అదే సంవత్సరం జూలై 4న పదవీ కాలము ముగిసింది. ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికలు కూడా గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరము నిర్వహించేందుకు ప్రభుత్వము సిద్ధమవుతుంది.అయితే ఇక్కడ పంచాయతీ ఎన్నికల కంటే ముందే ప్రాదేశిక ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతము మండల, జిల్లా ప్రజా పరిషత్తులు కూడా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. మున్సి పాలిటీలకు జనవరి 27న పదవీ కాలము ముగిసింది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలకు కూడా ఫిబ్రవరిలో పదవీకాలం ముగుస్తుంది. దీంతో వరుస ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పథకాలన్నీ అమలకు శ్రీకారం, చుట్టి స్థానిక పోరుకు సిద్ధమయ్యేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంది. జనవరి 26న ప్రతిష్ఠాత్మకమైన నాలుగు పథకాలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.




స్థానిక ఎన్నికల నేపథ్యంలోనే ప్రభుత్వము పథకాలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టిందని ప్రచారము ముమ్మరంగా జరుగగా. ప్రతిపక్ష పార్టీలు కూడా ఇదే ప్రచారాన్ని చేస్తున్న సంగతి తెలిసిందే.

### మారనున్న రిజర్వేషన్లు

రిజర్వేషన్లు మారుతాయని కొంతకాలంగా ప్రచారం జరుగుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ల విషయమై నేటికి స్పష్టత లేక పోవడంతో సర్వత్ర చర్చనీయాంశమైంది. రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వం కూడా మౌనంగానే ఉంది. కుల గణన తో రిజర్వేషన్లు మారుతాయని చర్చ జరుగుతుంది. కులగనన్న ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. రిజర్వేషన్ల నిర్ణయం తర్వాతే నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఎన్నికల సంఘం మాత్రం ఎన్నికలకు సంబంధించి తమ పరిధిలోని పనులు చక చక చేసుకుంటూ వెళ్తున్నారు.

### గుర్తులు ఇవే

స్థానిక సంస్థల ఎన్నికలు కాగానే మున్సిపాలిటీల ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో ఆశావాహులు పరుగులు పెడుతున్నారు. ఇప్పటినుంచి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇది ఇలా ఉండగా పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తులను ప్రకటించింది. బ్యాలెట్ పత్రాల ముద్రణ కు సన్నాహాలు చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే నాటికి బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు గులాబి రంగు వార్డు సభ్యుల అభ్యర్థులకు తెలుపు రంగు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేస్తున్నారు. సర్పంచ్ అభ్యర్థులకు ఉంగరం, కత్తెర, ఫుట్బాల్, బ్యాట్ ,బ్యాట్స్మెన్, స్టంప్స్, లేడీస్ పర్స్ ,టీవీ రిమోట్, టూత్ పేస్టు, పాన్ ,చక్క డబ్బా, బెండకాయ, కొబ్బరి చెట్టు, వజ్రం, నల్లబోర్డు, బకెట్, డోర్ హ్యాండిల్, చేతి కర్ర, మంచం, బిస్కెట్, జల్లెడ, పలక ,టేబుల్ ,బ్యాటరీ లైట్ బ్రష్, పడవ,చైన్ ,చెప్పులు, గాలి బుడగ గుర్తులు ఇచ్చేందుకు నిర్ణయించారు. వార్డు సభ్యులకు విద్యుత్ స్తంభం, షటిల్, బీరువా, స్టూల్, పొయ్యి, గ్యాస్ సిలిండర్, గౌన్, గరాట, కుండ, ఇల, డిష్ ఆంటీనా మూకుడు, గాజు గ్లాసు, ఐస్ క్రీమ్, కవర్, క టింగ్ ప్లేయర్, హాకీ స్టిక్, కర్ర బంతి, నెట్ టై, బూస్ట్ డబ్బా గుర్తులు కేటాయిస్తూ నిర్ణయించారు. పరిస్థితులను గమనిస్తున్న వివిధ పార్టీల నాయకులు గ్రామపంచాయతీ ఎన్నికలు త్వరలో జరిగే అవకాశం ఉండటంతో స్థానిక పోరుపై దృష్టి సారించారు. ఇప్పటికే మండల నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలను స్థానిక పోరుకు సిద్ధం చేస్తున్నారు. అధికార పార్టీ అభివృద్ధి పనులపై దృష్టి సారించింది. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక పోరులో విజయం సాధించాలని అధికార పార్టీ నాయకులు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు.

# జిల్లాలో శిశు మరణాల రేటును తగ్గించేందుకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో మినీ కాన్ఫరెన్స్ హాల్ లో చైల్డ్ డెత్ రివ్యూ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు జరిగిన 78 మరణాలలో 14 మంది చిన్నపిల్లల మరణాలపై డెత్ ఆడిట్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ చిన్న పిల్లల మరణాలు సంభవిం చకుండా తప్పించే మార్గాలను అన్వేషించాలని వైద్యాధికారులకు సూచించారు. ట్రాన్స్పోర్టేషన్ సౌకర్యము మెరుగుపరచాలని, వైద్య అధికారులు అందుబాటులో ఉండాలని, స్కానింగ్ సెంటర్లలో టిప్పా స్కానింగ్ ,2 డి ఎకో తదితర స్కానింగ్ లు చేయించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొని మరణాల నివేది కలను సమర్పించారు. ప్రతి ఒక కేసును క్షుణ్ణంగా విచారించి పలు సూచనలు చేశారు. ఎక్కువగా ప్రీ టర్మ్ బేబీస్, కన్జెంటల్ హార్ట్ డిసీజెస్ ఆస్పిరేషన్ కేసులు ఉన్నాయి. ముఖ్యంగా నివారించ తగిన మరణాలపై పలు సూచనలు చేశారు. తల్లులు తమ పిల్లలకు పాలు ఇచ్చిన తర్వాత భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయవలెనని , నెమ్మదిగా వెన్నుపై తట్టవలనని, త్రేన్పులు వచ్చిన తర్వాత మాత్రమే పిల్లలని పడుకోబెట్టవలెనని పసిపిల్లలకు స్నానం చేయించేటప్పుడు చాలా జాగ్రత్తగా నోట్లోకి నీరు పోకుండా చూడాలని అన్నారు . ప్రతి మహిళా ఆరోగ్య కార్యకర్త , ఆశ కార్యకర్త గృహ సందర్శన సమయంలో డెలివరీ అయిన బాలింతలకు కచ్చితంగా కౌన్సిలింగ్ చేయాలని ఆదేశించారు. ఇలా చేయడం వల్ల చాలా వరకూ ఆస్పిరేషన్ మరణాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ డెత్ రివ్యూ కమిటీ మెంబర్స్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ డాక్టర్ ఏ శ్రీనివాస్, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సుమన్ మోహన్ రావు ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ హరిత పవన్, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ , జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్, వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్ ,తరాల శంకర్, హెచ్ ఇ ఓ రాజేషం ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోరా జాన్సన్ ఎ.ఎన్.సి. పాఠశాలలో క్యాన్సర్‌డే వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని కోరా జాన్సన్, ఎ ఎన్.సి. పాఠశా లలో ప్రపంచ కాన్సర్ వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు క్యాన్సర్ డే ప్రాముఖ్యతని, క్యాన్సర్ రావడానికి గల కారణాలని,క్యాన్సర్ నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడంలాంటి వివిధ నృత్యాలు నాటికలను తెలిపే విధంగా ప్రదర్శించి ప్రజల్లో అవగాహన కలిగించే విధంగా ఉపన్యాసాలను, పాటలను ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ మహిపాల్ రెడ్డి డైరెక్టర్లు వర ప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికిష్ట, వంగల సంతోష్ రెడ్డి సరస్వతి అమ్మవారి పటానికి పూల మాల వేసి వసంత పంచమి వేడుకలతో పాటు క్యాన్సర్ వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు ఎంతో ఆకట్టుకు ఒదని ఇలాంటి క్యాన్సర్ అనే మహమ్మారిని పారద్రోలడానికి ప్రతి ఒక్కరు తనదైన శైలిలో సమాజంలో అవగాహన కల్పించాలని ఇలాంటి వ్యాధుల వలన ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా కోరా జాన్సన్ ఎ.ఎన్.సి. విద్యార్థులు ఎల్లప్పుడు ఉత్సాహంతో ముందుకు వెళ్ళాలని పేర్కొన్నారు.పర్యవరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించమని ప్రభుతం వీటి పట్ల చర్యలు చేపట్టడం



సంతోషకరమని పేర్కొన్నారు. చిన్నప్పటి నుండే పిల్లల్లో మ%శీ%చి ఆహారపు అలవాట్లు అలవారచాలని ఆరోగ్యకరమైన వాతవరణాన్నీ పెంపొందించాలని తల్లితండ్రులని కోరారు ఇ కార్యక్రమ%శీ%లో విద్యార్థిలు,ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బ%శీ%ది తల్లితండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం...

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. "సూర్య" దినపత్రికలో "మిషన్ భగీరథ పైప్ లైన్ రిపేర్" 12 వేల ఇళ్లకు నీటి సరఫరా బంద్.అనే కథనం ప్రచురితం కావడంతో కలెక్టర్ స్పందించి హుటాహుటిన మంగళవారం మెట్‌పల్లి పట్టణ శివారులో గల మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పైప్‌లైన్ లీకేజీలు, మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు నిరంతర నీటి సరఫరా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, సిబ్బంది సూచనలను పాటించి ప్రాజెక్టు విజయవంతానికి సహకరించాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో శ్రీనివాస్,డిఆర్డిఒ రఘువరన్, మిషన్ భగీరథ ఈఈ శేఖర్ రెడ్డి, డి.ఈ. ప్రేమ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మోహన్ సంబంధిత అధికారులు ఉన్నారు.

# కారు ద్విచక్ర వాహనం ఢీకొని మహిళ ఎస్ఐ మృతి

(మొదటి పేజీ తరువాయి)

జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. డీసీఆర్‌బీ జగిత్యాలలో పని చేస్తున్న ఎస్ఐ శ్వేత గతంలో కోరుట్ల, వెల్గటూరు, కథలాపూర్, పెగడపల్లి ఎస్ఐగా పని చేశారు.

## జీవితంలో ఎదగడానికి సైన్స్ ఎంతో ఉపయోగం

**సూర్య, హుజూరాబాద్**



విద్యార్థులు జీవితంలో ఎంతో ఎదగడానికి సైన్స్ ఉపయోగపడుతుందని, తద్వారా శాస్త్రీయ అవగా హన పెరుగుతుందని పలువురు వక్తలు అన్నారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో జరిగింది. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. బహుమతులు పొందిన వారిలో యశ్వంత్ రెడ్డి, మేరీ ఏంజిల్, సాహిత్య, గ్రీష్మ, అస్మిత, సహస్రలు విజే తలుగా నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్, ప్రధానో పాధ్యాయురాలు డిఎం శోభారాణి, ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాల శంకర్, మండల బాధ్యులు మల్లేశం, మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యునిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ జాతీయస్థాయిలో సత్తాచాటిన పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇటీవల జరిగిన యునిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్ (యు.ఐ.ఇ.ఓ) లో స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పతకాలను కైవసం చేసుకున్నారు.ఈ ఆంగ్ల ఒలింపియాడ్ లో బి.దివ్యాన్ష్ 1వ తరగతి, వి.అక్షయ్, జె.సుదీక్ష, యం.ఆధ్య శ్రీ 2వ తరగతి, కె.రుషిక,పూరవ్ మిట్టల్, వశిష్ఠ నందన్ 3వ తరగతి, ఇ.ప్రద్యుమ్న 4వ తరగతి, ఎ.లౌక్య, జి.విహాన్ రెడ్డి 5వ తరగతి, ఎ.హాస్య పటేల్ 7వ తరగతి, ఎ.తపస్య, జోయా మెహ్విష్, వి.స్వేత, ఆర్.ఆర్యన్ 8వ తరగతి, వి.వైష్ణవి, ఆన్య రమీన్, జి.అక్షయ 9వ తరగతి, సి.శ్లోక, ఆద్య చౌదరీ, ఎ.హంసిని 10 వ తరగతి కి చెందిన విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని పాఠశాల డైరెక్టర్ హన్మంత రావు తెలిపారు.ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన,అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, టి.యస్.వి.రమణ, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు సరిత, భవానీ, రబీంద్ర పాత్రో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






సేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్నసిరిసిల్ల
బుధవారం 5 ఫిబ్రవరి 2025




# నాగారంలో పోలీస్ మీకోసం కార్యక్రమం

## - చందుర్తి సీ ఐ జి. వెంకటేశ్వర్లు

**సూర్య కోనరావుపేట**

సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూ డయల్ 100 పై అవగాహన కలిగి ఉండాలని చందుర్తి సర్కిల్ సిఐ జి వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో మంగళవారం పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అపరిచితుల ద్వారా వచ్చే ఎస్ఎంఎస్, ఈమెయిల్స్, వాట్సాప్‌లో ద్వారా వచ్చే బ్లూ కలర్ లింకులను క్లిక్ చేస్తే మీ మొబైల్ లోని డాటా మొత్తం సైబర్ నేరగల చేతుల్లోకి



పోతుందని సూచిం చారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవదని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, సీసీ కెమెరాల ఏర్పాటు,రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని ఒకవేళ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర కార్మిక విధానాలను నిరసిస్తూ చేపట్టే ధర్నాను విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**

మున్సిపల్ కార్మికులకు 11వ పిఆర్సి ప్రకారం ఆగిపోయిన ఏరియస్ వేతనాలను వెంటనే చెల్లించాలంటూ సిరిసిల్ల ఏఐటీయూసీ కార్మిక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు.వేములవాడ,సిరిసిల్ల మున్సిపల్ కార్మికులకు 11వ పిఆర్సి ప్రకారం ఆగిపోయిన 5 నెలల ఏరియస్ వేతనాలు వెంటనే చెల్లించాలని,కాంట్రాక్టు కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,ఈఎస్ఐ,పిఎఫ్



సౌకర్యాలను, కనిసవేతనం 26 వేలుగాను నిర్ణయించాలని,కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఎఫ్ డి ఐలకు అనుకూలంగా మార్చి దేశీయ కార్మికులను బలిపశువులను చేయాలని చూస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను మార్చి 4వ లేబర్ కోడ్‌లుగా చేయాలని చూస్తోందని ఈ నిర్ణయాన్ని మార్చాలని కోరుతూ తెలుపుతూ,ఈ నెల 5వ తేదీన జరిగే కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా రాష్ట్ర ఏఐటీయూసీ పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నందున కార్మికులు, రైతులు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, సదానందం పాల్గొన్నారు.

## కుక్క దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం రోజున వీధి కుక్క పలువురి వ్యక్తులపై దాడి చేయగా ఆ కుక్క కాటుకు గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైనవి. గ్రామస్తుల కథనం



ప్రకారము గ్రామంలోని మహాలక్ష్మి ఆలయ ఆవరణలో రోడ్డుపై నడుచుకుంటూ వస్తున్న వ్యక్తులపై వీధి కుక్క దాడి చేయగా తీవ్ర గాయాలు కావడంతో అక్కడ ఉన్న స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా అంబులెన్సులో తీవ్ర గాయాలైన వారిని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లగా వైద్య సిబ్బంది నామమాత్రపు వైద్యాన్ని అందించి డాక్టర్లు తెలుగులో ఉన్నారని వేములవాడకు తీసుకెళ్లాలని చెప్పి అదే అంబులెన్స్‌లో వేములవాడ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తము పంపినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిలో పిరమండ్ల లాస్మవ్వ ఎవరు బంధువులు లేకపోవడంతో ఈమెను ఎందుకు తీసుకువచ్చారని అంబులెన్స్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనిపై వైద్య సిబ్బందిని వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు ఇస్తూ, అసలు కుక్క దాడి ఎప్పుడు జరిగిందని ఆశ్చర్యంగా ఎదురు ప్రశ్న వేస్తూ ఒకరు. అదేమీ లేదు మేము అలా అనలేదని మరొకరు. వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిపోర్టు చేశామని ఇంకొకరు ఒకరికొకరు పొంతన లేని సమాధానాలు ఇస్తూ వివరణ ఇచ్చారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ బాక్స్‌ల నిర్వహణ తదితర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం పరిశీలించారు.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు కోసం రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటుపై పోలీసు అధికారులతో చర్చించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం బ్యాలెట్ బాక్స్‌లు ఉపయోగించనున్న నేపథ్యంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌లోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులను కలెక్టర్ పరిశీలించారు. శుభ్రం చేసి రంగు వేసిన అనంతరం ప్రతి బాక్స్‌ను, లాక్ సిస్టంను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ బ్యాలెట్ బాక్సులకు ఆయిల్‌లూబ్రికెట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్, ఏఓ సుధాకర్ పాల్గొన్నారు.

## బీసీలకు అధిక రిజర్వేషన్లు కల్పించాలి

**సూర్య కొత్తపల్లి**

బీసీలకు అధిక రిజర్వేషన్లు కల్పించాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుల గణనలో అధిక శాతం జనాభా బీసీలే ఉన్నారని అందుచేత తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రిజర్వేషన్లను పెద్ద ఎత్తున పెంచాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు.

## వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న స్వామివారి 13వ వార్షిక బ్రహ్మోత్స వాలు అందరి సహకారంతో సఫల మైంది. ఈ మహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక అనుభూతిని పంచుకున్న



భక్తులకు కమిటీ వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉత్సవం ద్వారా భగవంతుడి అనుగ్రహం ప్రతి భక్తునిపై ప్రసరించాలని మన స్ఫూర్తిగా కోరుకున్నారు.

## హెూటల్స్‌పై మున్సిపల్ అధికారుల దాడులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లో గల పలు హెూటల్స్, బేకరీలపై మంగళవారం మున్సిపల్ అధికారులు దాడులు నిర్వహించి పారిశుద్ధ్యం కరువైన వాటిపై జరిమానాలు విధించారు. జమ్మికుంట రోడ్ లోని నటరాజ్ ఉడిపి హెూటల్, కరాచీ బేకరీ, సత్యనారాయణ స్వీట్ హౌస్ లపై అధికారులు దాడులు నిర్వహించి పారిశుధ్యం లేకుండా ఉన్న వాటిపై జరిమానాలు విధించారు. పారిశుద్ధ్యం లేకపోతే ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది అవుతుందని పట్టణంలోని హెూటల్ బేకరీ యజమానులు తగిన శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ దాడుల్లో మున్సిపల్ అధికారులు కిషన్ రావు, రమేష్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సత్కరించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సమ్మయ్యను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్య



క్షులు ఆకునూరి బాలరాజు, మాజీ కౌన్సిలర్లు భూక్య రెడ్డి నాయక్,కుడికల రవి,మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్,సీనియర్ నాయకులు చిన్నమనేని కమలాకర్ రావు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, గుల్లపెల్లి గౌతమ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తడగొండ వాసి ఎంపిక

**- ఎండి బఫత్ ఖాజా**

**సూర్య బోయినపల్లి**



అదిలాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన ఎండి బఫాత్ ఖాజా ఎంపికయ్యారు.ఈ నెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే 71వ రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎండి బఫత్ కాజా ఎంపిక కావడంతో జిల్లా కబడ్డీ అసోసియేషన్, మాజీ సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ వరలక్ష్మి కనకయ్య, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, కబడ్డీ అసోసియేషన్ అభినందించారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- సీసీ రోడ్లకు, సైడ్ డ్రైనేజిలకు 1 కోటి 84 లక్షల నిధులు మంజూరు**

**సూర్య కోనరావుపేట**



గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు.కోనరావుపేట మండలంలో గ్రామాల అభివృద్ధిలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో మండలానికి రూ.1 కోటి 84 లక్షలు సీఆర్ఆర్ నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ విప్ ప్రత్యేక కృషితో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.మండలానికి నిధులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సనుగుల పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థియ కార్యక్రమం

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్థియ కార్యక్రమం ప్రధానోపాధ్యా



యులు కటుకూరి ముఖేష్ సమక్షంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు డా.అభినయ ఆద్వర్యంలో విద్యార్థులందరికి పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు చేసారు,పిల్లలు ఆరోగ్యంగానే ఉన్నారని పరిశుభ్రత పాటిస్తూ ప్రతి నిత్యం పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఉడికించిన గ్రుడ్డు, ఆకుకూరలు, పండ్లు, రాగిజావ వంటి అన్ని రకాల కూరగాయలు ఆహారంగా తీసుకోవాలని, నూనెలు తక్కువ వాడుతూ చక్కెరలు అతిగా ఉన్న చిప్స్, కేక్స్, చాక్లేట్స్ వంటి నిల్వ చేసిన ఆహార పదార్థాలను తీసుకోరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ సంధ్యారాణి, ఏ.ఎన్.ఎం దివ్య ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, మేకల పద్మ, చింతల హరిష్మా, అగోలం మాధవి పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లో గల అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ కావడంతో నీరు వృధాగా పోతుంది. ఈ పైప్ లైన్ లీక్ విషయం గత ఏడాది నవంబర్‌లో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళిన దానిని పూర్తిగా రిపేరు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రిపేర్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.





# బడ్జెట్‌పై కాంగ్రెస్ నిరసన దీక్ష హాస్యాస్పదం

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి**

**సూర్య జగిత్యాల**



కేంద్రం బడ్జెట్‌లో తెలంగాణ ఊసే లేదని మాట్లాడ్డం కాంగ్రెస్ నేతల అవగాహనా రహిత్యంకు నిదర్శనం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి విమర్శించారు. భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం శాఖ ఆధ్వర్యంలో పేద మధ్యతరగతి వర్గాలను బలపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేక నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌తో ప్రవేశపెట్టిన అన్ని పథకాల్లో తెలంగాణా భాగస్వామి అని మరిచి మాట్లాడ్డం వారి అవివేకం అన్నారు. అర్బన్ స్టేట్ గా ఉన్న తెలంగాణలో 125 అర్బన్ లోకల్ బాడీస్‌కి అమృత్ పథకం ద్వారా నిధులు రాబోతున్నాయన్నారు. స్వనిధి పథకం తో లక్షల మంది స్ట్రీట్ వెండర్స్‌కి లబ్ధి చేకూరుతుంది, జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య భీమా కల్పిస్తుందన్నారు. పేద, మధ్య తరగతి రైతు సంక్షేమం కు బాటలు వేసింది కేంద్ర బడ్జెట్ అన్నారు. 2014 నుంచి 2024 వరకు మొత్తం 10 సంవత్సరాల మోదీ పాలనలో 17.6 కోట్ల ఉద్యోగాలు సృష్టించబడ్డాయన్నారు. దేశం అంత బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తుంటే కేవలం ఓర్వలేని బీఆరెస్, కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ అర్వింద్‌తో పాటు తెలంగాణ బిజెపి ఎంపిలకు కేంద్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువాల తిరుపతి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి జింబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శి బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కోశాధికారి దశరథ్ రెడ్డి, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు ఇట్నేని రమేష్, జగిత్యాల్ పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, జున్ను రాజేందర్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, ముద్దం రాము, సింగం పద్మ,పుష్ప రెడ్డి, మధురిమ, పిండేరు భానుప్రియ, మామిడాల కవిత, కడార్ల లావణ్య బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్లో 2001- 2002వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఒకే చోట ఆత్మీయ సమ్మేళనం మండలంలోని వెంకటాపూర్ వెంకటేశ్వర స్వామి గుట్టపై నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒక్క చోట చేరుకుని ఉత్సాహంగా ఆప్యాయంగా పలకరించుకొని సంవత్సరాల తర్వాత కలువడంతో ఎంతో ఆనందంగా గడిపారు. తరగతి గదిలో చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకుంటు సంతోషంగా గడపడం ఆనందదాయకం అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జర్నలిస్టు వన తడుపుల నాగరాజు అతని స్నేహితులు కొండగంటి ప్రభు, అఖిల్, తిరుపతి, హరి ప్రసాద్, సదుల ప్రసాద్, రమేష్ నాయక్, మోహన్, నాగభూషణం, రమేష్, గోపి, భీమ్ రావు, మానస, చంద్రకళ, భాగ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో కులగణన జరగాలి

**- టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల**



జనాభా పరంగా అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు దక్కాలనంటే సమగ్ర కులగణన సర్వే జాతీయ స్థాయిలో అవసరమని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా తరపున కృతజ్ఞతలు భవిష్యత్తులో నిర్వహించే జనాభా గణనలో కులగణన ను కూడా చేర్చాలని కేంద్ర ప్రభుత్వంను కోరారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే నివేదికకే పరిమితం కాకుండా అభివృద్ధి ఫలాలు క్షేత్ర స్థాయిలో అమలు చేసి బలహీన వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బండారు విజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, జిల్లా అధ్యక్షుడు కే.లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ములస్తం శివప్రసాద్,మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్‌గా మాధవ రెడ్డి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని సంగెం గ్రామంలో సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్‌గా కాటిపెల్లి మాధవ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాధవ రెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి దేవాలయాన్ని అభివృద్ధికి ఎల్ల వేళల కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పేద, మధ్య తరగతి ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్**
**- మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**సూర్య మెట్‌పల్లి**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్యతరగతి ప్రజలకు ఆమోద యోగ్యంగా ఉందని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 12 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్న వారు ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని, కిషన్ క్రెడిట్ కార్డ్ పరిమితి 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచిందని, ఈ బడ్జెట్ మధ్యతర గతి ప్రజలు సంతోషపడేలా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, చెట్లపల్లి మీనా, వెంకట్ రెడ్డి, సుంకేటి విజయ్, మద్దెల లావణ్య, రజిని,వరలక్ష్మి, బోడ్ల నగేష్, ముత్యంరెడ్డి, జుంగుల అనిల్ గౌడ్, తోకల సత్యనారాయణ, కొల్లేపు శ్రీనివాస్, పన్నాల రాఘవరెడ్డి, కన్నూరి సాగర్, బోడ్ల ఆనంద్, జెట్టి రూపేష్, కళాలి రాజిరెడ్డి, సుంకే అశోక్, నరేందర్, భాస్కర్, భోగ దత్తు సాయి, ప్రసాద్, హనుమాన్లు, భూమ రెడ్డి, అంబాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే రైతుల ఆత్మహత్యలు

**- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి**

**సూర్య ఇబ్రహీంపట్నం**



కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మంగళవారం రైతుల సమావేశంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రైతుబంధు ఇప్పటికీ రైతులకు రాకపోవడం రైతులు ఆత్మహత్యలకు కారణమని ప్రభుత్వం ఏర్పడి సంవత్సరము దాటిపోయిన ఇప్పటికీ ఒక్కసారి కూడా రైతుబంధు రైతులకు ఇవ్వకపోవడం తో రైతులు ఎరువులకు విత్తనాలకు చిన్న చిన్న కార్ రైతులు డబ్బులు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము రైతులకు రైతుబంధు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఇంకా మండల కేంద్రానికి చెందిన పిట్టల లింగన్న అనే రైతు ఇటీవల మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ దావ వసంత, మాజీ మార్కెట్ చైర్మన్ బాపు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రవాసి ప్రజా వాణిలో పిర్యాదు

**సూర్య మేడిపల్లి/బీమారం**



బీమారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ టీ పి సీ సీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆద్వర్యంలో మంగళవారం రోజు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన సురోజు రామస్వామి కొన్ని సంవత్సరాల క్రితం గల్ఫ్ లో మరణించగా అతని కుటుంబానికి రావలసిన ఇన్సూరెన్స్ డబ్బులు రాకపోవటంతో మంగళవారం రోజు మృతుని భార్య కళ,ఎల్లయ్య, భూదయ్యలను టీ పి సీ సీ కన్వీనర్ నరేష్ రెడ్డి హైదరాబాద్ తీసుకువెళ్ళి ప్రజా భవన్‌లో అప్లికేషన్ ఇప్పించారు.

## ఎల్లమ్మ బోనాల జాతరలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఎల్లమ్మ పట్నాలు, బోనాలు జాతర మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాబితపూర్ గ్రామ శక్తి కేంద్ర ఇంచార్జ్ శెట్టి రవీందర్, ఏగోళం సంతోష్, అరిగెల శ్రీకాంత్, బోగ నరేష్,గౌడ సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిగేలా చూడాలి

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్**

**సూర్య సారంగాపూర్**



ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిగేలా వైద్య సిబ్బంది చూడాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్య కార్యకర్తలు గర్భవతి మహిళ సందర్శన, ప్రసవానంతర సందర్శనలు చేయాలన్నారు.కాలం చెల్లిన మందులను ఉపయోగించవద్దన్నారు.ప్రసూతి గదిని పరిశీలించి,శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.రక్త పరీక్ష గదిని పరిశీలించి నమూనా సేకరణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధి కారి డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ రాధ, సీనియర్ వైద్య సిబ్బంది కుద్దస్, నర్సింగ్ ఆఫీసర్ దామోదర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన పిఆర్టియు నాయకులు

**- కుల గణన సర్వేలో పాల్గొన్న ఎన్యుమరెటర్లకు గౌరవ వేతనం విడుదల చేయాలని వినతి**

**సూర్య ఎండపల్లి**



మండలానికి నూతన తొలి ఎంపీడీవోగా నియామకమైన జక్కుల శ్రీనివాస్ ని పీ అర్ టీ యూ ఎండపల్లి నాయకులు కలిశారు అదేవిధంగా ఆర్థిక రాజకీయ విద్య, కుల గణన సర్వేలో పాల్గొన్న ఇనుమురేటర్లకు వీలైనంత త్వరగా గౌరవ వేతనం విడుదల చేయాలని ఆలాగే వారికి డ్యూటీ సర్టిఫికెట్లు ఇవ్వవలసిందిగా పిఆర్టిటిఎస్ తరఫున వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిమ్మ రవి, జోగం శ్రీనివాస్, మామిడి సంతోష్, బి. ధర్మేందర్, దెందుకూరు జగన్నాథ రావు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలకు అడ్డు గోడ రోడ్డు ఎక్కిన గ్రామస్తులు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని మన్నె గూడెం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అడ్డుగా గోడ నిర్మించటంతో మంగళవారం రోజు కాలనీవాసులు రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. కొమిరెడ్డి రాములు ఎమ్మెల్యే హయంలో 2008లో ప్రాథమిక పాఠశాలను నిర్మించినప్పటి రోజు నుండి విద్యార్థులు పాఠశాలకు వెళ్ళే రహదారి ఉపయోగ పడుతుంది, అట్టి రహదారి నాది అని రోడ్డుకు అడ్డుగా గోడ నిర్మించటంతో పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని, అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డుగా కట్టిన గోడను తొలగించి తగిన న్యాయం చేయాలని కోరారు.

# కాగితరహిత కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రవేశపెట్టనున్న ఇ-ఆఫీస్ విధానంలో భాగంగా సంస్థ లోని వివిధ విభాగాల కార్యాల యాలలో కాగిత రహిత కార్యకలాపాలు నిర్వ హించడానికి ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులకు అవగాహన కల్పించడం కోసం మంగళవారం ఆర్జీ-3 జీఎం కార్యాలయం లో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించా రు. ఈ శిక్షణా కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సులభతర కార్యాలయ విధానం అమలు చేయడంలో భాగం గా కాగిత రహిత సేవలు భద్రతతో నిర్వహించ డమే కాకుండా, సకాలంలో సంబంధిత అధికారుల ఆమోదం పొందేలా ఇ-ఆఫీస్ విధానాన్ని రూపొందించారని అన్నారు. ఈ విధానం ద్వారా నోట్ ఫైళ్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఒక కార్యాలయం నుండి ఇంకో కార్యాలయానికి క్షణంలో పంపించడమే కాకుండా త్వరగా ఉన్నతాధికారుల ఆమోదం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఈ పద్ధతిలో అధికారులు నిర్వహించిన అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇతర కార్యకలాపాలు ఆన్లైన్ లో భద్రంగా పొందుపరచబడతాయని తెలిపారు. ఈ విధానం ద్వారా కాగితాల వినియోగం చాలా వరకు తగ్గుతుందని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని అన్నారు. తదుపరి కార్పొరేట్ ఇ.ఆర్.పి. విభాగం ఐ.టి. మేనేజర్ ఎం.కిరణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఇ.ఆర్.పి. విభాగం ప్రాజెక్ట్ మేనేజర్ బి.హరిప్రసాద్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటు జిఎంలు గుంజపడుగు రఘు పతి, బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సిహెచ్.వెంకట రమణ, జె.రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం.రామ్మోహన్, విభాగాధిపతులు కె.చంద్రశే ఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, డి.జనా ర్ధనరెడ్డి, పి.రాజారెడ్డి, కాశీ విశ్వేశ్వర రావు, బి.వి.సత్యనారాయణ, కె.ఐలయ్య, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, సుజీత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంకులు సామాజిక సేవారంగంలో ముందుండాలి

**- మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్**

**సూర్య మంథని**



బ్యాంకులు వ్యాపార వాణిజ్య సేవలతో పాటు సామాజిక సేవ రంగంలో ముందుండాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. మంగళవారం గోదావరి అర్బన్ బ్యాంక్ కార్యా లయంలో బ్యాంకు సిబ్బంది, సుదాన్ గోల్డ్‌లోన్ సభ్యుల ఆధ్వర్యంలో మంథని పట్టణంలో చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి బ్యాంకు ముందుకు రావడం అభినందనీ యమన్నారు. సిబ్బంది మాట్లాడుతూ ఇతర బ్యాంకుల కంటే మెరుగైన సేవలు కస్టమర్లకు అందిస్తున్నామని, సీనియర్ సిటిజన్‌లకు, స్త్రీలకు డిపా జిట్లపై వడ్డీ శాతం ఎక్కువ ఉందని, తక్కువ వడ్డీకి, ఎక్కువ మొత్తంలో బంగారంపై రుణాలు ఇవ్వబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కార్యవర్గము అధ్యక్షులు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, సహాయక కార్య దర్శి ఆంజనేయులు, కోశాధికారి తగరం రాజులను ఘనంగా సత్కరించారు. గోదావరి అర్బన్ బ్యాంక్ క్యాలెండర్ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ కోర వేన రమేష్, సుదన్ గోల్డ్ లోన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల హెడ్ ఎన్నం పెల్లి సాయి కుమార్ ఏ.ఎస్.ఎమ్ వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ లక్ష్మణ్, సిబ్బంది శంకర్, గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తలుగా ఉండాలి

**- హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ**

**సూర్య మంథని**




జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి అనుసం ధాన కర్తలుగా ఉండి, రాజకీయాలకు అతీతం గా ప్రజల పక్షాన పోరా డాలని హైకోర్టు న్యాయవాది, మాజీ వార్డు సభ్యులు ఇనుముల సత్యనారా యణ అన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్‌ను సందర్శించి, ఇటీవల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన మంథని ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అభినంద నలు తెలిపి ఘనంగా సన్మానించి, సత్కరించారు. భవిష్యత్‌లో ప్రెస్ క్లబ్‌కు జర్నలిస్టులకు అవసరమైన న్యాయసహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్,ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య,సహాయ కార్యదర్శి ఆంజనే యులు, కోశాధికారి తగరం రాజు, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన పాత్రికేయులు కొమురోజు మారుతి, సీనియర్ పాత్రికేయులు కొమురోజు చంద్రమోహన్, ఆర్ల బాపు లకు సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి అనేది అత్యంత ప్రధానమైన వృత్తిని ఆయన తెలిపారు. రాత్రి పగలు తేడా లేకుండా వార్తల సేకరణలో జర్నలిస్టులు తీవ్రంగా శ్రమిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ సభ్యులు కంది కృష్ణారెడ్డి, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఒజ్జల శ్రీనివాస్, సిలివేరి మహేందర్, కేసారపు రవి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పౌర సేవలకు అంతరాయం కలగవద్దు

**- 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి**

**- పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో పౌర సేవలకు అంతరాయం కలగవద్దని జిల్లా పంచా యతీ అధికారి (డీ. పీ.ఓ) వీర బుచ్చయ్య అన్నారు. కమాన్ పూర్ మండల కార్యాలయంలో కమాన్ పూర్,రామగిరి మండల పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతి గ్రామంలో ఇంటి పన్నుల వసూలు 100% పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రతి సెక్రటరీ తమ సిబ్బందితో ఇంటింటికి వెళ్లి ఇంటి పన్ను చేయాలని ఆయన సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అన్ని రకముల పౌర సేవలు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మంథని డీ.ఎల్.పి.ఓ కొమ్మెర సతీష్, మండల అభివృద్ధి అధికారి జి.లలిత, కమాన్ పూర్ ఎంపీఓ కాటం భాస్కర్, రామగిరి ఎంపీఓ దేవర కొండ ఉమేష్‌లతో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్‌లోనీ క్రిసెంట్ హైస్కూల్‌లో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా పెద్దపల్లి ఏసీపి జీ. కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడు తూ మంచి ఆహారపు అలవాట్లు ఎంతగానో ఉపయోగపడతాయని పాఠ శాల దశలోనే విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు ఆహారపు అలవాట్ల, ప్రాధాన్యత గురించి తెలుసుకోవాలని అన్నారు. పిల్లల చురుకైన జీవితానికి సమతుల్య ఆహారం అవసరమని అవగాహన కల్పించారు. అనంతరం నర్సరీ నుండి పదవ తరగతి వరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమీరుద్దీన్, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీస్ క్రీడల్లో రాణించిన మహిళ పోలీసులు

**- అభినందించిన రామగుండం సిపి**

**సూర్య, సెంటినరీ కాలనీ**




మూడవ తెలంగాణ స్పోర్ట్స్ మీట్‌లో కమాన్ పూర్ మహిళ పోలీసులు రాణించారు. ఇందులో కూరపాటి శ్రీలత కబడ్డీతో పాటు యోగాలో రాణించి సిల్వర్ మెడల్ అవార్డులను అందుకుంది. ఈమెతో ఎలుకపల్లి జాహ్నవి జిమ్నాస్టిక్‌లో వాల్టింగ్ టేబుల్‌లో కాంస్య పథకం అందుకుంది. ఇటీవల కాళేశ్వరం జోన్ రామగుండం కమిషనరేట్ పరిధిలో జరిగిన కబడ్డీ పోటీల్లో రాష్ట్ర జట్టుకు కూరపాటి శ్రీలత క్యాప్టెన్సీ వహించారు. కబడ్డీలో రాణించి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లారు. అలాగే యోగా పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకొని మన్ననలను పొందారు. అలాగే ఎలకపల్లి జాహ్నవి జిమ్నాస్టిక్ వాల్టింగ్ టేబుల్ రాష్ట్ర స్థాయిలో రాణించి కౌశ్య పథకాన్ని అందుకున్నారు. వారిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ గోదావరిఖని ఏసిపి మడత రమేష్, గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు కమాన్ పూర్ ఎస్సైలు కొట్టే ప్రసాద్ రవళితో పాటు ఏఎస్ఐలు బాలాజీ నాయక్, రహీం ఖలీల్ ఖాన్, సిబ్బంది బాపన్న, బాలు, దాసి సతీష్, జంగిలి రమేష్, శంకర్, శ్రీనివాస్ అభినందించారు.

## తీన్మార్... నీ తీరు మార్చుకో...

**- మా జోలికొస్తే... ఊరుకోం...**

**- రెడ్డి జేఏసీ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రారెడ్డి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ నీ స్థాయిని మరిచి మాట్లాడుతున్నావ్ తీరు మార్చుకో మా వర్గం జోలికి వస్తే చూస్తూ ఊరుకోబమని రెడ్డి జేఏసీ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పలకల చంద్రారెడ్డి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం హనుమకొండ వేదికగా నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న రెడ్డిలపై చేసిన సంచలన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.రాజ్యాంగబద్ధ పదవిలో ఉంటూ ఒక వర్గాన్ని అవహేళన చేయటం సరికాదన్నారు.నవీన్ పై కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. తెలంగాణ రెడ్డి సమాజానికి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్‌గా జగదీశ్వర్ రావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్‌గా పుల్లూరు జగదీశ్వరరావు బాధ్యతలు చేపట్టనున్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆయా మండలాల తాహసిల్దార్‌ల బదిలీల ప్రక్రియ చేపట్టారు. అందులో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్‌గా జగదీశ్వరరావు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హెచ్ సెక్షన్‌లో సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జగదీశ్వర్ రావు కాల్వ శ్రీరాంపూర్‌కు బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ ఎండి వకీల్ ధర్మారం మండలానికి బదిలీపై వెళ్లారు.

## కళాశాలలో షీటీంల పై అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశా లలో విద్యార్థలకు షీ టీంలపై షీ టీమ్ ఇంచార్జ్ ఎస్.లావణ్య అవగా హన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా షీ టీం మెంబ ర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలు, ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో, జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరం నిఘా ఉంచుతుందని పేర్కొన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థినిలు 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమ స్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు, మౌనిక,ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతదేశ ఆర్థిక అభివృద్ధితో పాటు ప్రజల సంపదను పెంచే బడ్జెట్

## - కేంద్ర ఆదాయంలో రాష్ట్రాలకు 70 శాతం నిధులు ఇస్తున్న నరేంద్ర మోడీ
## - భారతదేశ ఆర్థిక శక్తిగా నిలబెట్టే బడ్జెట్
## - మాడిశెట్టి సంతోష్ కుమార్, కరీంనగర్ బిజెపి మండల అధ్యక్షుడు

**సూర్య, కొత్తపల్లి**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశ జీవన పరిస్థితులకు తగ్గట్లు వ్యాపార అనుకూలతకు తగ్గట్లు మేధోసంపత్తి పేద బడుగు బలహీన వర్గాల మరియు మధ్యతరగతి సంపన్న వ్యాపారస్తులకు అందరికీ మేలు చేసే విధంగా ముఖ్యంగా నూతన వ్యాపారాలు స్టార్టప్ కంపెనీలు పెట్టే యువ పారిశ్రామిక వేత్తలకు ఇటు రైతులకు, యువకులకు, శ్రామికులకు, వ్యాపారవేత్తలకు స్త్రీలకు, చిరు వ్యాపారులకు ఏ ఒక్కరిని కూడా నొప్పించని బడ్జెట్ దానికి ముఖ్య కారణం నరేంద్ర మోడీ గారు అయితే వారి ఆలోచనను అమలు చేసే వ్యక్తి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్. అందరికీ ఉపయోగపడే బడ్జెట్ తో అందులో అన్ని రాష్ట్రాలకు వారి అవసరాలకు తగ్గట్లు బడ్జెట్ లో నిధులు కేటాయించడం జరిగింది. తెలంగాణకు ఏమిచ్చారు అంటూ పనికిమాలిన విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నాయకులకు విమర్శించే నైతిక హక్కు లేదు. నరేంద్ర మోడీ గారు అధికారం చేపట్టాక గతంలో కాంగ్రెస్ ప్రభుత్వము




రాష్ట్రాలకు ఇచ్చే వాటా వివక్షతను చూసి 2014 సంవత్సరం నుండి 2025 సంవత్సరం వరకు రాష్ట్రాల ఇచ్చే వాటాను పెంచుతూనే వస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఆదాయంలో 78% రాష్ట్రాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తు. అలాగే రాష్ట్రాలకు 1.54 లక్షల కోట్ల రూపాయలను 50 సంవత్సరాలకు వడ్డీ లేకుండా అప్పుగా ఇస్తు. మరియు రాష్ట్ర వాటాల పన్నుల మొత్తాన్ని 27 వేల కోట్ల నుండి 30 వేల కోట్ల రూపాయల వరకు పెంచిన ఘన చరిత్రను వాస్తవాలను మరిచిన ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇటు బిఆర్ఎస్ పార్టీల నాయకులు విమర్శించడమే పనిగా పెట్టుకుని మాట్లాడడం తప్ప వారు సాధించేది ఏమీ లేదు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాలకు ఇచ్చే వాటా ఇంత ఇప్పుడు నరేంద్ర మోడీ గారి ప్రభుత్వము రాష్ట్రాలకు ఇచ్చే వాటా ఒక్కసారి చరిత్రలోకి వెళ్లి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని చురకలనిటించారు. నరేంద్ర మోడీ 2014 భారత ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసేనాటికి ప్రపంచంలో భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉన్న ఉన్న దేశం ఇప్పుడు 4 స్థానానికి చెర్రీ అగ్రరాజ్యాల సరసన నిలబడింది. కాబట్టి ఈ బడ్జెట్ వికసితభారత లక్ష్యంగా భారతదేశ ఆర్థిక శక్తిగా నిలబడే బడ్జెట్‌గా ప్రవేశపెట్టినందుకు నిర్మల సీతారామన్ గారికి కరీంనగర్ రూరల్ బిజెపి శాఖ పక్షాన ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడెం శ్రీనివాస్, మోతే శ్రీనివాస్ రెడ్డి, ఆవుల సునీల్, దూడెం రమేష్, వడ్లకొండ శ్రీనివాస్, మహమ్మద్ అఫ్రోజ్ ,వరి సంతోష్, ఆడెపు శ్రీకాంత్, డీ మోహన్ రెడ్డి, కే గణేష్ రెడ్డి,వరి అజయ్, మంద హరీష్, దొమ్మాటి తిరుపతి, కల్లేపల్లి మల్లేశం, డి హరికృష్ణ కనుకట్ల అరుణ్, వరి సంజయ్, దూడెం అరవింద్,రాజ్ కుమార్, విక్రమ్ ఉదయ్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆన్లైన్ సెమినార్

**సూర్య, కొత్తపల్లి**


ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎకోసిస్టం రిస్టోరేషన్ కోవిడ్ 19 లెసన్స్ ఫర్ పీపుల్ నేచర్ అండ్ క్లైమేట్స్ కి అప్రోచెస్ ఫర్ ఏ షస్టేనేబుల్ ఫ్యూచర్ అనే శీర్షిక పైన ఒకరోజు జాతీయస్థాయి ఆన్లైన్లో సెమినార్ను నిర్వహించారు. ఈ సెమినార్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ నాగేశ్వరరావు ఆమంచి సుదీర్ఘ కీలక ఉపన్యాసం చేశారు. దీనిలో ముఖ్యంగా కరోనా మహమ్మారి అనంతరం మానవ జీవన విధానంలో వచ్చిన మార్పులు, అంటు వ్యాధులు, క్లైమేట్ రిజైలెన్స్, పర్యావరణం పై సమాజంలో వస్తున్నటువంటి నూతన దృక్పథాలు, ప్రభుత్వాలు తీసుకోవాల్సిన అంశాలు, ఎజెండా 2030- సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 17 లక్ష్యాలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుని




వహించిన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ గారు మాట్లాడుతూ జంతి శాస్త్ర విభాగం జాతీయ స్థాయి ఆన్లైన్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, పర్యావరణంపై అవగాహన కల్పించడానికి ఇది ఒక మంచి ప్లాట్ఫారం గా పనిచేస్తుందని, మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసే దిశగా శాస్త్ర విభాగం ఆలోచన చేయాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక సంఘం జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ ప్రకృతిలో పర్యావరణంలో ఉద్భవించిన, ఉద్భవిస్తున్న నూతన మార్పుల పట్ల ఎప్పటికప్పుడు అనుచితంగా వ్యవహరించాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా డాక్టర్ ఏ జ్యోతిలక్ష్మి అసోసియేట్ ప్రొఫెసర్ జంతుశాస్త్ర విభాగాధిపతి, వేబీనార్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే కిరణ్ మై, వేబినార్ కో కన్వీనర్ డాక్టర్ బానోత్ కల్పన, డాక్టర్ డాక్టర్ డి రవీందర్ రావు, డాక్టర్ ప్రీతి డాక్టర్, పడాల తిరుపతి, డాక్టర్ తిరుక్కోవల శ్రీనివాస్, డాక్టర్ హరి జ్యోతి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ తాళ్లపల్లి రాజయ్య, డాక్టర్ పి నితిన్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ ఏ సోమ నరసయ్య, డాక్టర్ తోట మహేష్, డాక్టర్ పర్లపల్లి రాజు, డాక్టర్ చెక్కపల్లి తిరుపతి, డాక్టర్ నీలి వాసవి, డాక్టర్ జి మానస, డాక్టర్ స్వరూప రాణి తదితర అధ్యాపకులు, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వెంకన్న కోవెలలో ఘనంగా రథసప్తమి పర్వదిన వేడుకలు

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని చారిత్రక శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి పర్వదినం సందర్భంగా ఆలయంలో వైభవంగా ఆదిత్య హృదయ హెూమం నిర్వహించారు. ఆలయ అర్చకులు శేషం నవీనాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హెూమంలో భక్తులు విశేష సంఖ్యలో రథసప్తమి రోజున సూర్యభాగవానున్ని ధ్యానం చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయన్నది రథసప్తమి వ్రతము చే సూర్యభగవానుని అనుగ్రహముచే ఆయురారోగ్యాది సకల సంపదలు పొందుతారని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డు అసిస్టెంట్ బూట్ల కవిత, ఆలయ ధర్మకర్త గట్టు మల్లయాదవ్,దాసరి శ్రీనివాస్ పద్మ, కంది శంకర్, తిరుపతి,బొల్లబత్తిని రవీందర్, సత్యనారాయణ దేవేందర్,రాజు, నిజానం శ్రీనివాస్, రంజిత్, రాజకుమార్, గ్రామస్తులు, భక్తులు తదితరులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్**



మండలంలోని మద్దికుంట గ్రామంలో బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కత్తి రాకేష్ గౌడ్ జన్మదిన వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్ హాజరై రాకేష్ తో కేక్ కోపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు రాకేష్ గౌడ్ మునుముందు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రానున్న రోజుల్లో ఆయన అత్యున్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ బుర్ర సత్యం గౌడ్, గుర్రం వంశీ గౌడ్, కోట శ్రావణ్ రెడ్డి, రంగు సంపత్ గౌడ్, కత్తి సాత్విక్, చిల్లా అరుణ్ కుమార్, బుర్ర అఖిల్, బొంగోని మహేష్, చిల్ల వినయ్, మాచమల్ల సాయికుమార్, తిరుపతి, మాచర్ల వినయ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ అధికారి జిల్లా అడిషనల్ వైద్యాధికారి డాక్టర్ సుధారాణి స్పర్శ్ లెప్రసీ ప్రోగ్రాంపై పూర్తి అవగాహన కల్పించారు. ఒంటిపై స్పర్శ లేని తెల్ల మచ్చలపై అవగాహన కల్పించారు. ఒకవేళ వాటిపై స్పర్శలు లేనట్ల యితే సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంబంధిత డాక్టర్ను కలిసి చికిత్స తీసుకోవాల్సిందిగా కోరారు. కొన్ని విటమిన్ల లోపంతో కలిగే తెల్ల మచ్చలకు కూడా పూర్తిస్థాయిలో చికిత్స చేయించుకోవాలని చెప్పారు. సమాజంలో కుష్టి వ్యాధిపై ఉన్న ఆపోలను తొలగించడానికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. లెప్రసీ ట్రీట్మెంట్ తో నూరు శాతం క్యూర్ చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. సరైన సమయంలో చికిత్స తీసు కుంటే ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాగే ఈ నెలలో ఫిబ్రవరి 10 న జరిగే జాతీయ పురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ తులసీ దాస్, ప్రధానోపాధ్యాయులు జయ ప్రకాష్, డాక్టర్ నిక్కత్, డాక్టర్ కళ్యాణ్ శ్యామల, శ్రీనివాస్, రోజా తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నరసింహులపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వంతడుపుల అజయ్ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. అట్టి విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు గంధం సుమన్‌లు మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వంతడుపుల సమ్మయ్య, రాచపల్లి కుమార్, వంతడుపుల అరుణ్, కుటుంబ సభ్యులు అంతడుపుల రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
**- బిజెపి**


**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల వరకే పరిమితం అని, పేద ప్రజలకు ప్రయోజనం కల్పించే ఏ పని చేయడం లేదని, చిత్తశుద్ధి లేదని బిజెపి జిల్లా నాయ కులు బింగి కరుణాకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గణేష్ నగర్ లోని డబుల్ బెడ్ రూమ్‌లను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు సందర్శించడం హాస్యా స్పదమని అన్నారు. పేదలను పట్టించు కోలేదని బిఆర్ఎస్‌ను తిట్టిన కాంగ్రెస్ నేతలు 14 నెలలుగా డబుల్ బెడ్ రూములు పంచడంలో ఎందుకు శ్రద్ధ చూపడం లేదని ఆయన ప్రశ్నించారు. విలేకరులు నిర్మించుకున్న గృహాలపై కోర్టులో ఉన్న కేసును విత్ డ్రా చేయించడంలో కాంగ్రెస్ నాయకులు విఫ లం చెందారని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వెంకటేశ్వర దేవాలయం పునరుద్ధరణ కు విరాళం అందజేత

**సూర్య, గంగాధర**



గంగాధర గ్రామంలో వెంకటేశ్వరా స్వామి గుడి పునరుద్ధరణ చేయడానికి సింగిల్ విండో వైస్ చేర్మెన్ వేముల భాస్కర్ మంగళవారం విరాళం అందజేశారు. తన వంతుగా 15,016 రూపాయలు విరాళం అందించినట్లు తెలిపారు. గుడి పునర్ణిమానంలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాధర తాజా మాజీ సర్పంచ్ మడ్లపల్లి గంగాధర్, మున్నూరు కాపు సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు మేడ్లపల్లి శ్రీనివాస్, నాయకులు, సామంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులో ఉన్న దర్గా భూమిని అక్రమంగా ఇతరులకు కట్టబెట్టే యత్నం

## - దొడ్డిదారిన దర్గా భూమిని విక్రయించే కుట్రలు చేస్తే అడ్డుకుంటాం
## - దర్గా పరిరక్షణ కమిటీ నేత హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసఫ్

**సూర్య, కరీంనగర్ టౌన్**

నగర శివారులోని తీగల వంతెన వద్ద కోర్టు కేసులో ఉన్న హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గా భూమిని, కొందరు అక్రమార్కులు కలిసి ఇతరులకు విక్రయించడానికి కుట్రలు చేస్తున్నారని దర్గా పరిరక్షణ కమిటీ నేత హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసఫ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన 22 గుంటల దర్గా భూమిని అక్రమంగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి జరుగుతున్న కుట్రలపై దృష్టి సారించి, తక్షణమే శాఖా పరమైన చర్యలు చేపట్టాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనికీ, జిల్లా కలెక్టర్ ను కోరారు. కేసు ఓ.ఎస్ నెంబర్ 2287/2006, ఓఎస్ నెంబర్ 599/2006, ఓఎస్ నెంబర్ 119/2019 కరీంనగర్ కోర్టులో, ఓ.ఎస్ నెంబర్ 1335/2012, 1588/2022 ద్వారా వక్ఫ్ ట్రిబ్యునల్ లో ఈదర్గాహ్ భూమికి సంబంధించిన ఒక ఎకరా రెండున్నర గుంటల భూమిపై



కేసులు నడుస్తున్నాయన్నారు. అలుగునూర్ కు చెందిన కొందరు అక్రమార్కులు కలిసి దర్గా కమిటీ మాజీ అధ్యక్షుడు మాజిద్ అలీ మిలాఖాత్ అయి, దర్గా అధ్యక్ష పదవి కోసం ఇటీవల బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరి, అధికార దర్పాన్ని ఉపయోగిస్తూ, స్థానిక ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ దర్గా భూమిని ఇతరులకు అక్రమంగా కట్టబెట్టే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. దర్గాహ్ భూమిని పరి రక్షించాల్సింది పోయి, దర్గాహ్ భూమిని లోలోపల విక్రయించడానికి కుట్రలు చేస్తూ కొందరు బ్రోకర్లతో చేతులు కలిపి, లోపాయకారి ఒప్పందం చేసుకొని, కోర్టు కేసుల్లో, వక్ఫ్ బోర్డు ట్రిబ్యునల్లో ఉన్న దర్గాహ్ భూమిని అక్రమం గా ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించే దుర్మార్గపు ఆలోచనకు దిగడం సిగ్గు చేటన్నారు. దర్గాహ్ భూమి అన్యాక్రాంతం కాకుండా, అక్రమార్కుల చేతిలోకి వెళ్లకుండా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, వక్ఫ్ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. షేర్ అలిబాబా దర్గాహ్ ను, దర్గాహ్ భూమిని తాము కలిసికట్టుగా రక్షించుకుంటామని, మాజిద్ అలీ ఎన్ని కుట్రలు చేసిన, తమ ప్రాణాలు అడ్డం పెట్టుకొని అడ్డుకొని తీరుతామన్నారు. దర్గాహ్ భూమితో చెలగాటం ఆడొద్దని, అక్రమార్కులు తమ తీరు మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## బడ్జెట్ పేద మధ్యతరగతి ప్రజలకు వరం

**బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి**

**సూర్య-మానకొండూర్**



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారా మన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి 50,65,345/- రూపాయల బడ్జెట్ ను కేటాయించడం పట్ల మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజి రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్,కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట వేసిందని అన్నారు. మేక్ ఇన్ ఇండియా, మేడిన్ ఇండియా లక్ష్యంగా నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామీణ ప్రజలకు లబ్ది చేకూరేలా బడ్జెట్ రూపొందించారని కొనియాడారు. ఆదాయ పన్ను 12 లక్షల వరకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేద మధ్య తరగతి ప్రజలకు లబ్ది చేకూరేలా రూపొందించిన బడ్జెట్‌ను కాంగ్రెస్ వర్గాలు విమర్శించడం సిగ్గుచేటని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు అప్పానీ తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి తిరుపతిరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, మండల ఉపాధ్యక్షులు పోచంపల్లి శ్రీనివాస్, మండల కార్య దర్శి నందగిరి బలరాం,ఆరెపల్లి సునంద్ కుమార్, కిసాన్ మోర్చా ఈస్ట్ జోన్ అధ్యక్షులు మావర్ల కోటేశ్వర్, బి.జె.వై.ఎమ్ మండల ఉపాధ్యక్షులు మడ్డి రాకేష్, నాయకులు దేవసాని సంపత్,బండి మహేష్ గౌడ్,భూమయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మోడి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, హుజురాబాద్**



కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రయోజనాల కోసం బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంగళ వారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మోడి చిత్రపటా నికి బిజెపి నాయకులు పాలాభిషేకం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని అన్నారు. బడ్జెట్ కేటాయింపులన్ని వికసిత భారత్ లక్ష్యంగానే జరిగాయని, అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని అన్నారు. బడ్జెట్ లో రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్ మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయిం చారని అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు, కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం, పిఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. ఆదాయ పన్ను పరిమితిని పెంచడం మధ్య తరగతి ఉద్యోగులకు ప్రయోజనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, నాయకులు గంగిశెట్టి రాజు, గంగిశెట్టి ప్రభాకర్, నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్, యాళ్ల సంజీవరెడ్డి, పోతుల సంజీవ్, బొరగాల సారయ్య, మొలుగురి నగేష్, చింతల కిరణ్, బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య, రాజేష్ ఖన్నా, మొలుగురి రాజు, కొండల్ రెడ్డి, తాళ్లపల్లి దేవేంద్ర, సబ్బని మాధవి, మాడిశెట్టి చందర్,కుసుమ సమ్మయ్య,హృతిక్ పాల్గొన్నారు.

## హుజురాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- వి.ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఆ సమస్యల న్నీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని హుజురా బాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం ఆయన హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన సందర్శించి పరిశీలించారు. డ్రైనేజ్, త్రాగు నీరు సమస్య ఉందని వివరించగా వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నగర్ కాలనీలో ఉంటున్న వారిలో అర్హులైన ప్రతి లబ్దిదారునికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ పరిపాలన కాలంలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు పంపిణీ చేయకపోవడం దారుణమని, ఇప్పటి ఎమ్మెల్యే, అప్పటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, వీటిపై ఎందుకు శ్రద్ధ చూపలేదని అన్నారు. ప్రజా ధనం వృధా చేయడం సరికాదన్నారు. కేంద్రం తాను ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి చూపిందని అన్నారు. అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, కాజీపేట శ్రీనివాస్, మేకల తిరుపతి, ఆలేటి సుశీల, నేరెళ్ల మహేందర్ గౌడ్, ఎండి అప్సర్, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మండలం తహసిల్దార్ యాకన్న బదిలీ

**సూర్య, ఓదెల**

ఓదెల మండల తహసిల్దార్ యాకన్న ను సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ చేస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం రోజు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న జె సునీతను ఓదెల తహసిల్దార్ గా నియమించారు.

## రథ సప్తమిని పురస్కరించుకొని యోగాసనాలు

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



మంగళవారం రోజున శ్రీవాణిం పాఠశాలలో టి.టి.డి హిందు ధర్మ ప్రచార పరిషత్ వారిచే రథ సప్త మిని పురస్కరించుకొని విద్యార్థుల తో సూర్య నమస్కారాలు, యోగాస నాలు చేయించడం జరిగింది. ఆదిత్య హృదయ పారాయణం విద్యార్థులకు సూర్యుని యొక్క శక్తిని గురించి, ఈ సూర్య నమస్కారాల వలన కలిగే లాభాలను గురించి యోగ టీచర్స్ M.బాలయ్య, M.సత్తయ్య పిల్లలకు అర్థమయ్యే విధంగా చాలా చక్కగా రథసప్తమి విశిష్టతను గురించి తెలియ జేయడం జరిగింది. ఇందు లో భాగంగా విద్యార్థులకు క్షీరాన్న ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యోగ టీచర్స్ M.బాలయ్య, M.సత్తయ్య, కరస్పాండెంట్ గూళ్ళ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ గూళ్ళ మానస, ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేసారు.

## పలువురు తహసీల్దార్ల బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులను జారీ చేశారు. రామగిరి తహసీల్దార్ బోర్కర్ రామచంద్రరావును బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పుల్లూరి జగదీశ్వర్ రావు పెద్దపల్లి కలెక్టరేట్ సూపరిండెంట్ నుండి శ్రీరాంపూర్ తహసీల్దార్, జె. సునీత సూపరిండెంట్ ఆఫ్ కలెక్టరేట్ నుండి ఓదెలకు, ఎండి వకీల్‌ను కాల్వ శ్రీరాంపూర్ నుండి ధర్మారంకు, బోర్కర్ రామచంద్రరావును రామగిరి నుండి సుల్తానాబాద్‌కు, బి.మధుసూ దన్ రెడ్డి సుల్తానాబాద్ నుండి ముత్తారంకు, పి. సుమన్ ముత్తారం మండ లం నుండి రామగిరి మండలానికి, ఎండి ఆరిపోద్దీన్‌ను ధర్మారం మండ లం నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌కు సూపరింటెండెంట్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్ పగలగొట్టి కాపర్ వైర్ చోరీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామ శివారులో గత రెండు రోజుల క్రితం ఎస్ఎస్ - 76/25 కేవీఏ ట్రాన్స్ పార్మర్ టాప్ పగలగొట్టి అందు లోని కాపర్ వైర్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు విద్యుత్ ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి తెలిపారు. కాపర్ వైర్ విలువ రూ. 10 వేల ఉంటుందన్నారు. కాపర్ వైర్ చోరీయైన విష యాన్ని అక్కడి రైతులు మంగళవారం అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## వైకుంఠధామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు వైకుంఠధామంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీవో) కొమ్మెర సతీష్ సూచించారు. పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సూచన మేరకు మంగళవారం వైకుంఠధామం ను ఆయన పరిశీలించారు. బోరింగ్‌లను, నల్లాలను, అక్కడ వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట సెక్రటరీ భూక్య ప్రేమలత ఉన్నారు.

## అబాకస్ అకాడమీ టాలెంట్ టెస్ట్‌లో 8 ఇంక్లైన్ కాలనీ పిల్లలకు బహుమతులు

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



అరిస్టోకిడ్స్ అబాకస్ అకాడమీ నుండి ఈ నెలలో నిర్వహించిన అంతర్జాతీయ అబాకస్ టాలెంట్ టెస్ట్‌లో గోదావరిఖని 8 ఇంక్లైన్ కాలనీలో అబాకస్ టీచర్ మంజుల వద్ద శిక్షణ తీసుకుంటున్న పిల్లలు ట్రోఫీ, సర్టిఫికెట్లు అందుకున్నారు ఆన్ లైన్ ఆఫ్ లైన్‌లో 22 దేశాలకు చెందిన 1 లక్ష మంది పిల్లలు పోటీ పడిన ఈ టాలెంట్ టెస్ట్ లో సబ్ జూనియర్ షైనీ స్టార్ అవార్డ్ బి. శ్రీ పూర్వి, స్టార్ పెర్ఫార్మర్ జి. విహాన్ రాథోడ్ జూనియర్ షైనీ స్టార్ అవార్డ్ నందా దీప్తి, స్టార్ పెర్ఫార్మ ర్‌గా ఎన్.కీర్తి ట్రోఫీ, సర్టిఫికెట్లు అందుకున్నారు అబాకస్‌కు ఆధార సూత్రం దాని తీగలకు అమర్చిన పూసల సంఖ్యలు ఒక్కో తీగకు ఉన్న పూసల సంఖ్య, ఒక సంఖ్యలోని ఒక్కో స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తుంది సంఖ్యా శాస్త్రంలోని ప్రాథమిక విధానాలైన కూడిక, తీసివేత, గుణకారం, భాగ హారం చేయడానికి ఉపయోగింపబడిన ప్రథమ సాధనం అబాకస్ అని టీచర్ మంజుల వివరించారు.

# ఎగువ మానేరు జలాశయానికి గోదావరి జలాలు...!

## - మల్లన్న సాగర్ నుండి 0.5 టీఎంసీల నీటి విడుదల - పెరుగుతున్న జలాశయం నీటిమట్టం.

## - హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

**సూర్య గంభీరావుపేట**

మల్లన్న సాగర్ నుండి గోదారమ్మ పరుగులు పెడుతూ ఎగువ మానేరు జలాశయంలోకి సోమవారం చేరింది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 2 టీఎంసీలు కాగా యాసంగి పంటల కోసం గత



డిసెంబర్ నెలలో కుడి ఎడమ కాలువల ద్వారా అధికారులు నీటిని విడుదల చేశారు. నీటిని విడుదల చేసే సమయంలో జలాశయంలో 1.2 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కుడి ఎడమల కాలువల ద్వారా గంభీరావుపేట ముస్తాబాద్ మండలాలకు దాదాపు 10ఎకరాలకు సాగునీరు అందించడానికి అధికారులు నిర్ణయించారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందుతుందో లేదో పంటలు ఎలా పండుతాయోనని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతూ వస్తున్నారు. స్థానిక నాయకులు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎగువ మానేరు జలాశయం నీటి సమస్యను



వివరించగ వెంటనే కూడా వెళ్లి వాగు ద్వారా 0.5 టీఎంసీల నీటిని ఎగువ మానేరు జలాశయంలోకి నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి జలాలు మానేరు జలాశయంలోకి చేరుతుండడంతో యాసంగి పంటకు డోకా లేదని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పంటలు ఎండుతాయని ఆందోళన ఉండేది..

మానేరు జలాశయంలో పూర్తి స్థాయిలో నీటిమట్టం లేకపోవడంతో యాసంగి పంటలు పండుతాయో ఎండుతాయోనని భయంగా ఉండేది. ఇప్పుడు గోదావరి జలాలు మానేరులోకి విడుదల చేయడంతో మాకు భయం పోయింది. చివరి ఆయకట్టుకు నిరంధించి పంటలు ఎండిపోకుండా అధికారులు చూసుకోవాలి.



**- బొంగు మల్లయ్య, ఆయకట్టు రైతు నర్మాల**

### అన్నదాతలకు అండగా ప్రభుత్వం..



అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.ఎగువ మానేరు ఆయకట్టు రైతుల నీటి సమస్యను సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి వివరించడంతో వెంటనే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి 0.5 టీఎంసీల నీటిని విడుదల చేయడానికి అధికారులను ఆదేశించారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు.రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుంది. నీటి విడుదలకు సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు.

**- మహమ్మద్ హమీద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

### చివరి ఆయకట్టుకు నిరందిస్తాం..



యాసంగి పంటకు నిర్ణయించిన ప్రకారం చివరి ఆయకట్టుకు నీరందే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మల్లన్న సాగర్ నుండి గోదావరి జలాలు రావడంతో జలాశయంలో నీటి మట్టం పెరుగుతోంది. ప్రస్తుతం 1.2 టీఎంసీలు ఉండగా 0.5 టీఎంసీల నీరు వచ్చి చేరితే,1.7 టీఎంసీల నీరు చివరి ఆయకట్టుకు నీరు అందుతుంది.ఆయకట్టు రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు. రైతులు నీటిని వృధా చేయకుండా ఆదా చేసుకోవాలి.

**- తబరీజ్ , ఇరిగేషన్ ఏఈ**

# అట్టహాసంగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ ప్రారంభ వేడుక

## -మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా రామగుండం ను తీర్చిదిద్దుతా -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

వ్యక్తి వికాసము, మానవతా దృక్పథం, దేశ ఔన్నత్యం అనే బృహత్తర లక్ష్యాలతో.. రాజకీ యాలకు అతీతంగా, నిస్వార్థ సేవా భావంతో పురుడు పోసుకున్న రామగుండం రిక్రియేషన్ క్లబ్ ప్రారంభ వేడుక సోమవారం రాత్రి ఇక్కడి ఎన్టీపీసీ లోని శ్రీమయి కన్వెన్షన్ హాల్ లో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం ప్రాంత ంలో రిక్రియేషన్ క్లబ్ ప్రారంభం కావడం సంతోష ంగా ఉందని, అయితే ఈ క్లబ్ లో మహిళలు, చిన్న పిల్లలు ఆడుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి సౌకర్యాలు కల్పించాలని నిర్వాహక ులకు సూచించారు. రామగుండం ప్రాంతం గత 20 ఏళ్లుగా వెనుకబాటుకు గురైందని, మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అనుకున్న సమయంలో బొందల గడ్డ గా మారడం దురదృష్టకరమని, గత పాలకులే ఇందుకు కారణమని ఆరోపించారు. అభివృద్ధి అంటే ఏంటో తాను చేసి చూపిస్తానని, మాంచెస్టర్ ఆఫ్ ఇండియా గా రామగుండం ను తీర్చిదిద్దడమే తన ముందున్న ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. తాను చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఇప్పటివరకు ఏ ఒక్క పేదవాడికి కూడా





అన్యాయం జరగలేదని, కొంత మంది ఇబ్బందులు పడ్డప్పటికీ, అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పర్యావరణానికి అనుగుణంగా కొత్త పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుందని, ముఖ్యంగా నగరంలో అధునాతన షాపింగ్ కాంప్లెక్స్ లు, మహానగరాలను తలపించే రోడ్లు, సెంట్రల్ లైటింగ్ తో పాటు ఇతరాత్ర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ప్రధానంగా సామాన్య ప్రజలకు సంబంధించిన అంశాల్లో పూర్తిస్థాయిలో ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడడం, ప్రజల కనీస అవసరాలు పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. రామగుండం రిక్రియేషన్ క్లబ్ అభివృద్ధికి తాను పూర్తిస్థాయిలో సహకరిస్తానని, సభా వేదికగా తాను రిక్రియేషన్ క్లబ్ లో సభ్యత్వం తీసుకుంటున్నట్లు రాజ్ ఠాకూర్ ప్రకటించారు. రిక్రియేషన్ క్లబ్ ప్రారంభ వేడుక సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆరుగురు విద్యార్థినులకు సైకిల్ లు, త్వరలో జరగబోయే వార్షిక పరీక్షలకు హాజరయ్యే 38 మంది విద్యార్థులకు బ్యాగులు, ఎగ్జామ్ కిట్ లను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అందజేశారు. రామగుండం రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో రిక్రియేషన్ క్లబ్ ఉపాధ్యక్షులు పుప్పాల విక్రమసింహారావు, ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీనివాస్, కోశాధికారి తూమల అశోక్ రావు, జాయింట్ సెక్రెటరీ చెరుకు బుచ్చిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రముఖ పాత్రికేయులు నిట్టూరి జీవన్ బాబు, కల్చరల్ సెక్రెటరీ చందుపట్ల తిరుపతిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, ప్రముఖ వ్యాపారస్తులు రియాజ్ అహ్మద్, మెడ చక్రపాణి, రుద్రభట్ల చంద్రశేఖర్, చింతల రాజిరెడ్డి, బి.రాజమల్లుగౌడ్, తూముల రాజేశ్వరరావు, బి.సురేష్ కుమార్ గౌడ్, మంచికట్ల వెంకటస్వామి, వెంకటరామిరెడ్డి, తానిపర్తి గోపాల్ రావు, కొలిపాక మల్లయ్య, బంక రామస్వామి, కజాంపురం రాజేందర్, మారుపాక రాజేంద్రకుమార్, చెలుకలపల్లి తిరుపతి, చిట్టిమల్ల కిషోర్, మంచికట్ల బిక్షపతి, పీఎస్. అమరేందర్, ఈద జగన్మోహన్ రెడ్డి, కొల్లూరి శ్రీనివాస్, జి.నాగేశ్వర్ రావు, వొల్లాల సురేష్, శంతన్ కుమార్ తదితరులతోపాటు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు, రిక్రియేషన్ క్లబ్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# ఎస్ఐ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ

**సూర్య జగిత్యాల**



గొల్లపల్లి మండలం చిల్వకోడూరు సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన ఎస్ఐ శ్వేత కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరామర్శించారు. అంతకు ముందు ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆయన జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం గది వద్ద కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న ఎస్ఐ కుటుంబ సభ్యులను ఎస్పీ ఓదార్చారు. వారి వెంట డిఎస్పీ రఘు చందర్, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు




# బధిరుల పాఠశాల విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మల్కాపూర్ రోడ్డులోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి అభినందించారు.ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెల మొదటి శనివారం రౌండ్ టేబుల్ ఇండియా స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయస్థాయి బధిరుల ఆటల పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ పోటీల్లో 15 మంది బాలికలు, 22 మంది బాలురు పాల్గొని ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి 12 బహుమతులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ఉదయ్ కుమార్, ఉపాధ్యాయులు మోహన్ రావు తెలిపారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ మంగళవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు.

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య - సుల్తానాబాద్**



తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మంద కిషన్ గీత కార్మికుడు సుగ్లాంపల్లి లో ఉన్న తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైన కింద పడడంతో పక్క ఎముకలు,తొంటి విరిగి తీవ్ర గాయాలు కాగా కరీంన గర్ లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. శ్రీరాంపూర్ మాజీ జడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ బాధితుడు కిషన్ ను పరామర్శించి ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మంద కిషన్ ను ప్రభుత్వం ఆదుకోవాలని తోటి గీత కార్మికులు కోరుతున్నారు.

# మహిళ ఆత్మహత్య

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన నునావత్ సునీత (38)ఆత్మహత్య చేసుకొని మృతి చెందింది.కుటుంబ సభ్యుల సమాచారం మేరకు మృతురాలు గత కొంతకాలంగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ హాస్పిటల్ కి వెళ్లి చికిత్స చేయించుకోవడానికి ఆమె వద్ద డబ్బులు లేక మానసికంగా కృంగిపోయి తన ఇంట్లో రేకుల షెడ్యూల్ రాడ్డుకి చీరతో ఊరికి పెట్టుకొని చనిపోయిందని తెలిపారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఎస్ఏపీ లో ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ పై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో ఎస్ఏపీ లో ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ పై ఆర్జీ-2 జిఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని విభాగాల ముఖ్య అధికారులకు డిజిఎం(ఐటి ), పిఎం ఈఆర్పి శ్రీ హర ప్రసాద్, సీనియర్ ప్రోగ్రామర్ ఐటి కార్పొరేట్ కె.శంకర్, ప్రోగ్రామర్ ఐటీల కార్పొరేట్ జి.శ్రీరమ్య లు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కాగిత రహిత, సమయా భావం కలగకుండా సంస్థకు సంబంధించిన అనుమతులు లావాదేవీలు పేపర్ వర్క్ లేకుండా శాప్ లోనే ముఖ్య అధికారుల సంతకాలు, కార్పొరేట్ స్థాయి అధికారులు అనుమతులను కంప్యూటర్ ద్వారానే అందించే ఫైల్ మూవ్మెంట్ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటి వరకు సింగరేణి వ్యాప్తంగా ఉత్తర, ప్రత్యుత్తరాలు, సర్క్యులర్ లు, కాగితాల పైన జరుగుతూ ఉన్నాయి. ఇకపై అన్ని రకాల ఉత్తర,



ప్రత్యుత్తరాలు ఎస్ఏపీ ద్వారా మాత్రమే జరగడానికి ఫైల్ మేనేజ్మెంట్ సిస్టమ్ అనే ప్రోగ్రాం ను తయారు చేయడం జరిగింది. దీని వినియోగం వలన సమయం చాలా వరకు ఆదా అవడమే కాక కాగితం వాడకం పూర్తిగా తగ్గించుకోవచ్చు. అందుకే యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకొని మొదటి విడతలో అన్ని ఏరియాల సంబంధిత అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ ప్రక్రియ వల్ల సమాచారం మొత్తం ఆన్లైన్ లో ఎల్లప్పట్టికి భద్రంగా ఉంటుంది కాబట్టి ఇక పై ఈ నూతన విధానాన్నే కొనసాగించాలని డిజిఎం(ఐటి ), పిఎం ఈఆర్పి హర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమములో ప్రాజెక్ట్ అధికారి సుంకరి మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, ఎస్ఓటు జిఎం ఏం.రాముడు, నిమ్ డీజీఎం జావేద్ హుస్సైనీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, స్టోర్స్ డీజీఎం సుజన్ మెహ్రా, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఐఇడి డీజీఎం మురళీకృష్ణ, డిజిఎం (పర్సనల్) %ు% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, డీజీఎం షావేల్స్ టి.జనార్ధన్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, అడిషనల్ మేనేజర్ క్వాలిటీ సుభాష్, ఓసీపీ-3 స్టోర్స్ ఎఈ హరిప్రసాద్, సివిల్ ఇఇ వినయ్ సాగర్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ ఏం.అశ్వనీ, తదితరులు పాల్గొన్నారు.

# బి. సీ. కులగణన విజయవంతంపై కృతజ్ఞతలు

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా బీసీ కులగణన చేపడతామని హామీ ఇచ్చి, ఆ హామీని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వనికి,బి. సి సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఇది దేశ చరిత్రలోనే ఒక చారిత్రాత్మక మైన నిర్ణయం అని అన్నారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన జరుపుతామని హామీ ఇచ్చిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన ను విజయవంతంగా జరిపి కేబినెట్ లో ఆమోదించి, ప్రత్యేక అసెంబ్లీ సమావేశం పెట్టడం హర్షనీయం అని అన్నారు. బీసీ కులగణన ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ఓ బి సి లు అందరికి రిజర్వేషన్లు పెరిగి సామాజిక, విద్య, ఉద్యోగ,ఉపాధి, రాజకీయ లలో అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. రాష్ట్రంలోని బీసీ లందరికీ ఒక పండుగ వాతావరణమని అన్నారు. బి. సి, కులగణన విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ కి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి , పి. సి. సి.అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,బీసీ



సంక్షేమ శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ గౌడ్ కి, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కిగౌడ్ కి,కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశ్రమల,అసెంబ్లీ వ్యవహారాల %×. ు% శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎం ఎల్ సి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాష్ట్ర ఓబిసి సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ ,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ జువ్వడి నర్సింగ్ రావు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వడి కృష్ణారావు, జగిత్యాల జిల్లా బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం వెంకటేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

**- క్యాన్సర్ పై అవగాహన అవసరం - డాక్టర్ శరణ్య యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రపంచ అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా లయన్స్ ఆఫ్- సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో కలవచర్ల లోని ప్రగతి విద్యాసంస్థల నందు లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య చే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ఒక ప్రాణాంతక వ్యాధి. ముందుగానే గుర్తించే తొందరగా నయం చేయవచ్చు కానీ, చాలా సందర్భాల్లో క్యాన్సర్ లక్షణాల గురించి తెలియకపోవచ్చుని, దీని కారణంగా వ్యాధి ముదిరిపోయి చికిత్స కష్టమవుతుంది. అందువల్ల, క్యాన్సర్ అవగాహన పెంచడం చాలా ముఖ్యం.ఆకస్మిక బరువు తగ్గడం, దీర్ఘకాలిక దగ్గు లేదా గొంతు నొప్పి, శరీరంలో గడ్డలు, అలసట, చర్మ మార్పులు వంటి క్యాన్సర్ లక్షణాల ఉన్నట్లు అనిపించినట్లయితే తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని తెలిపారు. క్యాన్సర్ అనేది కేవలం చికిత్స ద్వారా గెలవాల్సిన పోరాటం కాదని, దాన్ని మూలాల నుండి తొలగించాల్సిన పోరాటం దానిని మంచి ఆహారం, ఆరోగ్యకరమైన జీవన విధానంతో మందులేని క్యాన్సర్ వ్యాధికి అడ్డుకట్ట వేయొచ్చని ప్రజలకు తెలియ చెప్పడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మెలుమురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి, డైరెక్టర్స్ ,మాజీ జడ్పీటీసీ గంట వెంకట వెంకట రమణ రెడ్డి, మేకల మారుతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.




# అధికారుల సెలవు దరఖాస్తుకు ప్రత్యేక పోర్టల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




వివిధ ప్రభుత్వ శాఖల్లో అధికారులు, ఉద్యోగుల సెలవు దరఖాస్తు, మంజూరు విధానం ఆన్లైన్ లో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక సాఫ్ట్ వేర్ రూపొందించింది.టీం ఇండియా సంస్థ సీఈవో చైతన్య ఆధ్వర్యంలో ఈ లీవ్ మేనేజ్మెంట్ పోర్టల్ సాఫ్ట్ వేర్ తయారుచేసి మంగళ`వారం జిల్లా కలెక్టర్ కు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేపర్ వర్క్ తగ్గించేందుకు, సెలవు మంజూరులో పారదర్శకతకు ఈ పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. అధికారులు సెలవు కోసం ఈ పోర్టల్ లో దరఖాస్తు చేస్తే జిల్లా యంత్రాంగం పరిశీలించి తగిన చర్య తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో టీమ్ అప్ సంస్థ కోఫౌండర్ రంజిత్ రెడ్డి, లక్ష్మీప్రసన్న, అనిల్ శర్మ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై అవగాహన సదస్సు

**సూర్య,రాయికల్**

జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో ఆశ డే సందర్భంగా బేటి బచావో బేటి పడావో గురించి అల్లిపూర్ పి.హెచ్.సి లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం గురించి, మిషన్ శక్తి స్కీమ్,మహిళా సాధికారత మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ అందించే సేవలు, సఖి గురించి,చైల్డ్ హెల్ప్ లైన్ ల గురించి లింగ నిర్ధారణ నిషేధ చట్టం పై మహిళలకు అవగాహన కల్పించారు.ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసరు డా. సమిన తబస్సుమ్,మహిళా సాధికారత కేంద్రం టీమ్ బి. స్వప్న,కే గౌతమి,జెండర్ స్పెషలిస్ట్ పాల్గొన్నారు.




# ఎస్ సి సబ్ ప్లాన్ నిధులు మంజూరు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని 18 గ్రామాలకు సి ఆర్ ఆర్,ఎస్ సి సబ్ ప్లాన్ నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు మంగళ వారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లోని ఎస్ సి వాడల్లో సిసి రోడ్లు, మురిగి కాలువల నిర్మాణం కోసం ప్రభుత్వం కోటి 75 లక్షల మంజూరు చేసిందని అన్నారు. అబారిపేట రూ :9 లక్షలు, తుర్తి రూ :10లక్షలు, తాండ్రియాల రూ :15 లక్షలు, గంబీర్ పూర్ రూ :10 లక్షలు, కలిగోట రూ :7 లక్షలు, ఇప్పపల్లి కి రూ :7 లక్షలు, పోతారం కు రూ.9 లక్షలు, చింతకుంట కు రూ :10 లక్షలు, భూషణ్ రావు పేట కు రూ:10 లక్షలు, ఊటుపల్లి కి రూ :7లక్షలు, పెగ్గర్ల కు రూ :7లక్షలు, తక్కళ్లపల్లి కి రూ :10లక్షలు, సిరికొండ కు రూ 20 లక్షలు, పోషానిపేట కు రూ 9.లక్షలు , దూలురు కు రూ :9లక్షలు, దూంపేట కు రూ :9 లక్షలు, బొమ్మేన కు రూ : 9లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కు , ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘన సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్ద బొంకూర్ గ్రామ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ మూడవ సారి ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంగల కనకయ్య ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వెంగల కనకయ్య మాట్లాడుతూ మూడవ సారి ఎన్నికవడం పట్ల శ్రీనివాస్ ను అభినందించారు. కుల సంఘ సభ్యులు శ్రీనివాస్ కు మద్దతుగా నిలువడం చాలాసంతోషం గా ఉన్నదని, గ్రామ సమస్యలపై ప్రతి నిత్యం పోరాడటం, గ్రామ సహజ వనరులను కాపాడాలని శ్రీనివాస్ ని కోరుతూ భవిష్యత్తు లో మరిన్ని పదువులు అధిరోహించాలని కోరుకుంటున్నాను అన్నారు. మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో అందించిన బాధ్యతను మీరనుకున్నట్లుగా నమ్మకంతో వ్యవహరిస్తానని పెద్దలందరికి కృతజ్ఞతాభి వందనాలు అందచేస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమం లో వెంగల కనకయ్య , వేముల రాంచంద్రం, పిల్లలమర్రి వీరేశం, దామరకుంట శ్రీనివాస్, మెరుగు లింగమూర్తి, నిమ్మల నరేష్ , కల్వల రాకేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయా పార్టీల నాయకులతో ఎంపీడీవో రామ్మోహన చారి ఆధ్వర్యంలో రానున్న ఎన్నికల దృష్ట్యా ఓటర్ లిస్టు ఫైనల్ పబ్లికేషన్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకుల నుండి సూచనలు, సలహాలు స్వీకరించారు. ఎన్నికల నియమావలిపై ప్రజా ప్రతినిధులకు, నాయకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన చారి, సూపరిండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టిమేషన్ కాస్ట్ చెల్లిస్తే విద్యుత్ కనెక్షన్

**- రామగిరి ఏఈ మహేందర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని స్మశాన వాటికకు విద్యుత్ కావలిస్తే ఎస్టిమేషన్ కాస్ట్ చెల్లించాలని విద్యుత్ ఏ.ఈ కోరండ్ల.మహేందర్ రెడ్డి కోరారు. దాత రేండ్ల తో స్మశాన వాటిక అభివృద్ధి... విద్యుత్ కనెక్షన్ ఇవ్వని అధికారులు అనే సూర్య కథనంపై విద్యుత్ ఏ.ఈ వివరణ ఇచ్చారు. స్మశాన వాటికకు విద్యుదీకరణ కావాలి అని ఎవరైనా కాన్సెంట్ ఇచ్చినచో, వారి పేరున ఎస్టిమేట్ వేసి డిమాండ్ నోటీసు ఇస్తామని తెలిపారు. ఇట్టి అమౌంటును డిపార్టుమెంటుకు చెల్లించినచో విద్యుత్ లైనును వేయగలమని ఆయన తెలిపారు. విద్యుత్ సమస్యలపై ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా రామగిరి కార్యాలయానికి వచ్చి సమస్య పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

# కుల గణన చారిత్రాత్మక నిర్ణయం

**- మాట ఇస్తే కాంగ్రెస్ మడమ తిప్పదు - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కాంగ్రెస్ మాట ఇస్తే మడమ తిప్పదని, ఇచ్చిన మాట ప్రకారం కుల గణన, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి, ఆ నివేదికను అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈరోజు సువర్ణ అక్షరాలతో లెక్కించదగ్గ రోజు అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం మీడియాతో వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో భాగంగా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే -2024 నివేదికను ఇవాళ శాసనసభలో సీఎం రేవంత్, మండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టడం హర్షనీయమని పేర్కొన్నారు. 4 ఫిబ్రవరి, 2024 కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.సర్వేలో 3.54 కోట్ల కుటుంబాలు పాల్గొన్నాయని, 75 అంశాల ప్రాతిపదికగా సర్వే జరిగిందని రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సర్వే నిర్వహించడం రికార్డు అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 6 నవంబర్, 2024న ప్రారంభమైన సర్వే 25 డిసెంబర్, 2024 వరకు 50 రోజుల పాటు కొనసాగడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సరిగ్గా ఏడాదిలోపు ఈ నిర్ణయం నివేదికగా మారి సభముందుకు వచ్చిందని, ఇది ఓ చరిత్రాత్మక సందర్భం అని పేర్కొన్నారు. సర్వే తయారీలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలతో పాటు కర్ణాటక, బిహార్ సహా వివిధ సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిందని, ఇది ఆషామాషీగా చేసిన సర్వే కాదని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, రాష్ట్రంలోని ఇతర బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి విధానాల రూపకల్పన చేయడానికి ప్రభుత్వం ఉపయోగిస్తుందని తెలిపారు.బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం టికెట్లు అందిస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించడం హర్షనీయమని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు.

# కుల గణన సర్వే పేరుతో కాంగ్రెస్ 150 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసింది

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల గణన సర్వే చేపట్టామని, దేశానికే రోల్ మోడల్ గా కుల సర్వే నిలుస్తుందని ముఖ్యమంత్రి ,మంత్రులు ప్రగల్బాలు పలుకుతుంటే , కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుల గణన సర్వే పెద్ద బోగస్ అని లెక్కలతో సహా చూపెట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుందని , దీనిబట్టి చూస్తే కాంగ్రెస్ 150 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుచేసి ఏం సాధించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు.మంగళవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ 150 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కూడా సరైన రిపోర్టును కాంగ్రెస్ సర్కార్ రాబట్టు కోలేకపోయిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన బీసీ లెక్కలకు , నేడు కాంగ్రెస్ చెబుతున్న బీసీ లెక్కలకు తేడా ఉన్నట్టు , దాదాపు 21 లక్షల బీసీలు తగ్గారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లేవనెత్తిన ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. కులాల సర్వే కోసం 150 కోట్ల ప్రజాధనాన్ని కాంగ్రెస్ వృధా చేసిందని , ముఖ్యంగా అనేక ప్రాంతాల్లో ప్రజలు సర్వేను తిరస్కరించారన్నారు. ప్రధానంగా కుల గణన సర్వే సమయంలో అనుచిత ప్రశ్నల అవసరాన్ని ప్రశ్నిస్తూ ప్రజలు సర్వేలో పాల్గొనడానికి నిరాకరించారన్నారు.ప్రభుత్వ సర్వే కంటే , ఓటర్లను తారుమారు చేయడానికి, కాంగ్రెస్ నెరవేర్చని వాగ్దానాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన రాజకీయ స్టంట్ అని ఆయన ఆరోపించారు. కులగనన సర్వే సఫలమైన విధానం కాదని విఫలమైన విధానమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం తేల్చిన లెక్క ప్రకారం అయినా 50 శాతం పైగా బీసీలు ఉన్నందున, కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రాబోయే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## అరబ్ అడ్వొకేట్ తో చర్చించిన గల్ఫ్ కార్మిక నాయకులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలు వాటి పరిష్కారాల గురించి భారత గల్ఫ్ కార్మిక నాయకులు రఘు అడ్వకేట్ తో చర్చలు జరిపారు. మాజీ ఎమ్మెల్యే, ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి యూఏఈ దేశం దుబాయి లోని ప్రముఖ లీగల్ కన్సల్టింగ్ సంస్థ 'మహ్మద్ సల్మాన్ అండ్ లీగల్ కన్సల్టెంట్స్' సంస్థను మంగళవారం సందర్శించారు. అరబ్ అడ్వొకేట్ సాద్ మహ్మద్ అల్ మర్జూఖి, భారతీయ న్యాయవాదులు బిందు ఎస్ చెట్టూర్, అశ్విన్ చతుర్వేది లతో గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలు వాటి పరిష్కారాల గురించి చర్చించారు. 2010 లో షార్జాలో 17 మంది భారతీయులను ఉరిశిక్ష నుంచి తప్పించడంలో బిందు కీలకంగా వ్యవహరించారు. అనిల్ వెంట నంగి దేవేందర్ రెడ్డి, మంద భీంరెడ్డి, సుతారి సత్యం, పబ్బ భూమేష్ తదితరులున్నారు.

## ఎం ఆర్ పి ఎస్ వాల్ పోస్టల్ ఆవిష్కరణ

**సూర్య మేడిపల్లి**

ఈ నెల 7న హైదరా బాద్ లో జరుగబోయే వేల గొంతులు లక్ష డప్పుల భారీ బహిరంగ సభ వాల్ పోస్టల్,కరపత్రాలను మంగళవారం రోజు మేడిపల్లి మండల కేంద్రము లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మేడిపల్లి మండల ప్రెసిడెంట్ బంగారు దీపక్ మాట్లాడుతూ ఈ నెల 7న హైదరా బాద్ లో ఎస్సీ వర్గీకరణ అమలుకై జరుగబోయే వేల గొంతులు లక్ష డప్పుల భారీ బహిరంగ సభ కు మండలం లోని అన్ని గ్రామాలనుండి ఊరికో బస్సు కుటుంబాని కో డప్పు చొప్పున ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ మకిలె ఇజ్రాయేల్,కాచారం మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్,మేడిపల్లి మాజీ వైస్ సర్పంచ్ జిక్కీ మధు,మోతే రాజన్న,రేపల్లి గంగాధర్,అంతడుపుల విజయ్,మారం పెల్లి హరిదాసు,బొల్లె గంగారం,చిట్యాల శంకర్,ఈదుల ప్రవీణ్,పాలేపు రమేష్,దోమల అనిల్,రాజేష్,అజయ్,నారాయణ,శాంతయ్య లు పాల్గొన్నారు.

## జలశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన సురభి నవీన్

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం లోని ఐలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన జలశుద్ధి కేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురభి నవీన్ ప్రారంభించారు. . అనంతరం యాదవ సంఘసభ్యుల పిలుపు మేరకు ఐలాపూర్ గ్రామంలోని మల్లన్న దేవాలయానికి వెళ్ళి మల్లన్న స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్, వారితోపాటు బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ వివిధ మోర్చాల పథాధికారులు,గ్రామ ప్రజలు,బీజేపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలి

**సూర్య జగిత్యాల అర్బన్**



ప్రపంచాన్ని కలవర పెడుతున్న క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని అంగన్వాడి టీచర్ సంకోజి పద్మారాణి అన్నారు.జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం -2 లో, ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సంకోజి పద్మారాణి మాట్లాడుతూ ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించడమే కాకుండా నివారణ, చికిత్స, నియంత్రణకు ఎలాంటి మార్గాలు ఉన్నాయో వివరించారు. ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లను ఎక్కువగా తీసుకోరాదని, తమ బరువును కూడా నియంత్రణలో ఉంచుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య కొత్తపల్లి**



కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని, బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని , అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బడ్జెట్ కేటాయింపులపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం రోజున బిజెపి కొత్తపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం , స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగానిధులుకేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి,జవాజి రమేష, దుర్గం జగన్ గౌడ్, కోమటిరెడ్డి ఆంజనికుమార్, సోమినేనికర్ణాకర్ , బైరెడ్డివంశీ, ఇల్లందుల ఆనంద్, రంజిత్ గౌడ్, అనిల్, మల్లేశం యువమోర్చా అధ్యక్షులు ప్రశాంత్ లతో పాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## లింగ నిర్ధారణ పరీక్ష చట్టం పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్ష చట్టం జిల్లా సలహా కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు. లింగ నిర్ధారణ చట్టం జిల్లాలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించుటకుగాను చేపట్టు చర్యల గురించి ఈ సమావేశములో చర్చించడం జరిగిందని డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.జిల్లా లోని అన్నీ స్కానింగ్ కేంద్రాలను ప్రోగ్రాం అధికారి ఆకస్మిక తనిఖీలు చేస్తూ నివేదికలు ఎ ప్పటికప్పుడు అందించాలని కమిటీ సభ్యులు సూచించారు. మండల స్థాయిలో వైద్యాధికారులు , పర్య వేక్షక సిబ్బంది ఆశాలు , ఆరోగ్య కార్యకర్తలు లింగ వివక్ష పట్ల క్షేత్ర స్థాయి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని , లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ కేంద్రాలను గుర్తించి చట్ట పరమైన చర్యలు చేపట్టాలని , ప్రతి స్కానింగ్ కేంద్రం జిల్లా అథారిటీ లో రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా కఠిన నిబంధనలు అమలు చేయాలని ఇట్టి సలహా కమిటీ లో పలు కఠిన తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి , న్యాయ నిపుణులు ఎం సంతోష్ కుమార్ , న్యాయవాది , జిల్లా సమాచార మరియు పౌర సంబందాల శాఖ అధికారి ఎన్ భీమ్ కుమార్ , ప్రోగ్రాం అధికారి డా.అనురాధ , సఖి కోఆర్డినేటర్ భారతి , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శిరీష , డాక్టర్ రేఖ , మాస్ మీడియా అధికారి వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తుల ప్రత్యేక పూజలు..

**- ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని పిలుపు...**

**సూర్య చిగురుమామిడి.**

భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పాంబ బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది.శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపేతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఆలయ నిర్మాణం పనులు 80శాతం పూర్తయ్యాయని స్వామివారి భక్తులు సహకరిస్తే త్వరలోనే విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని చెప్పారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పాంబండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్,సిద్దిపేట,హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్,పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

# చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ**



**సూర్య-గోదావరిఖని**

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ ఆటో డ్రైవర్లు చెత్త సేకరణ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసి) జె.అరుణశ్రీ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని పలు డివిజన్ లలో పర్యటించిన ఆమె పారిశుద్ధ్య నిర్వహణ తీరును, అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా 36 వ డివిజన్ లో స్వచ్ఛ ఆటో గత కొన్ని రోజులుగా రెండు ట్రిప్పులకు బదులుగా కేవలం ఒక ట్రిప్పు మాత్రమే పని చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ద్వారా స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్ల పని తీరును ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుందని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి సానిటరీ సూపర్ వైజర్లు, ఇన్స్పెక్టర్లు సిబ్బంది పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భాద్యతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. అలాగే 42, 46 డివిజన్ లలో మురుగు నీటి కాలువలను పరిశీలించారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రిలో డ్రైనేజ్ వ్యవస్థ ను పరిశీలించారు. నగర పాలక సంస్థ నిర్వహణకు వీలుగా ఆర్అండ్ బి శాఖ సహకారంతో డ్రైనేజ్ ను ప్రధాన మురుగు నీటి కాలువతో అను సంధానం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో నగర పాలక సంస్థ చేపట్టిన చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. నిర్మాణం పూర్తయిన నైట్ షెల్టర్ పరిశీలించి ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించారు. రామగుండం రైల్వే స్టేషన్ ఏరియా ప్రధాన రహదారి డివైడర్ లలో పెరిగిన ముళ్ళ చెట్లను ప్రత్యక్షంగా పరిశీలించి వాటిని తక్షణమే తొలగించాలని ఆదేశించారు. అలాగే మున్సిపల్ ఆఫీస్ నుండి ఫైవింక్లయిన్ వరకు కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ ఎస్ఈ శివానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు సునీల్ రాథోడ్, కుమార స్వామి తదితరులు ఉన్నారు.

# విజిలెన్స్ అనుసరిస్తున్న విధానాలు కార్మికులకు శాపంగా మారుతున్నాయి

**- మారుపేర్ల సమస్యను విజిలెన్స్ విచారణ పేరుతో నిర్లక్ష్యం తగదు - ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల వెంకన్న**

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ అనుసరిస్తున్న విధానాలు కార్మికులకు శాపంగా మారుతున్నాయని ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. ఆర్జీ-3 డివిజన్ లో మారుపేర్ల బాధితుల సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి జిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం పర్సనల్ డిజిఎం సుదర్శనంకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ...సింగరేణిలో విజిలెన్స్ డిపార్ట్మెంట్ అనుసరిస్తున్న విధానాలు కార్మికులకు శాపంగా మారుతున్నాయని, విజిలెన్స్కు వెళ్లిన కేసులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోక సంవత్సరాల తరబడి కార్మికులు మానసిక శోభ అనుభవిస్తున్నారని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ పారదర్శకంగా నిజాయితీగా జవాబుదారి తనంగా లేకపోవడం ఆక్షేపించాల్సిన విషయమని, కార్మికుల వారసులు ఎలాంటి తప్పు చేయకపోయినప్పటికీ రికార్డులలో జరిగిన పొరపాట్లను ఆసరా చేసుకుని వారిని అనేక రకాలుగా వేధిస్తున్నారని అన్నారు. కార్మికుల పిల్లల ఓపికకు పరీక్ష పెట్టకుండా కేసుల పురోగతిని తెలిపే బాధ్యతను ఒక సెల్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసుల పురోగతిపై బాధితులకు వివరించడానికి, వారికి మనోధైర్యం కల్పించడానికి సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న కార్మికులు, కార్మిక సంఘాలు విజిలెన్స్ పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్, నాయకులు ఎం.కాంతయ్య, మారు పేర్ల బాధితుల సంఘం నాయకులు శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగులను పట్టించుకోక పోవడం దురదృష్టకరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఎన్నోఒడిదుడుకులతో కొన్ని వందల కోట్ల నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రక్తాన్ని చెమటగా మార్చి అంచెలంచెలుగా ఎదగడానికి కృషి చేసి, ప్రపంచంలో పేరు ఉన్న సంస్థలలో ఒకటిగా ఉండడానికి కృషి చేసి భారత దేశానికి వెలుగులు ఇస్తూ తెలంగాణ అభివృద్ధి లో భాగస్వాములైన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులను యాజమాన్యం కానీ, ప్రభుత్వాలు కాని పట్టించుకోక పోవడం దురదృష్టకరమని సింగరేణి అల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు చాలా మంది రూ.1000, 2000 పెన్షన్తో ఎన్నో ఇబ్బందులతో కాలం గడపడం జరుగుతుందని, 11 వ వేజ్ బోర్డుకు సంబంధించిన పెన్షన్ ఇంక రివైజ్ చేయకపోవడం వలన పెన్షనర్లు చాలా ఇబ్బందులకు గురవుతు న్నారు. సిపిఆర్ఎంఎస్ హెల్త్ కార్డులు చాలా మందికి చివరి స్టేజికి వచ్చాయని, హాస్పిటల్లో కూడా చాలా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కోల్ బెల్ట్ కు సంబంధించిన ఎంపీ లు చొరవ తీసుకొని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ కనీసం రూ.2000 వేలు ఉండే విధంగా, ఉద్యోగులు ప్రతి నెల తీసుకునే పెన్షన్ సంవత్సరానికి 5 శాతం పెంచే విధంగా,11 వ వేజ్ బోర్డుకు సంబంధం చిన ఫెన్షన్ రివైజ్ చేసి ఇప్పించే విధంగా, సిపిఆర్ఎంయస్ హెల్త్ కార్డులు ద్వారా ఇచ్చే 8 లక్షల రూపాయలు ఇప్పుడు వచ్చే రోగాలకు సరిపోక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 8 లక్షల రూపాయలు అయిపోయిన వారికి మరోసారి అవకాశం ఇచ్చే విధంగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కృషి చేసి రిటైర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## ఎన్ హెచ్ ఆర్ సి కమాన్ పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బూర్ల వంశీ ఆదేశాల మేరకు కమన్పూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో, పోలీస్ స్టేషన్లో, ప్రభుత్వ ఆసుపత్రిలో, గోదావరిఖని-2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఎన్ హెచ్ ఆర్ సి క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన ఎన్ హెచ్ ఆర్ సి ప్రశ్నించడానికి స్వచ్ఛందంగా, నిజాయితీగా ముందు ఉంటుంది అని తెలియజేయడం జరిగింది.అలాగే ఎటువంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా బాధితులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ ఓడేటి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కమలాకర్, జిల్లా నాయకులు తాటిపాముల రాజ్యలక్ష్మి, కమాన్ పూర్ మండల అధ్యక్షుడు తాటిపాముల శ్రీనివాస్, మాటూరి సంతోష్ కుమార్,నీలి రమేష్,భోగి సాంబరాజు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పై ఫిర్యాదు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల రెడ్డి సంఘం అధ్యక్షులు జూకంటి సుధాకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు రాజంపేట మండల పోలీస్ స్టేషన్లో రెడ్డి కులము పేరు పెట్టి దూషించినందున ఈరోజు రాజంపేట పోలీస్స్టేషన్లో చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పై ఫిర్యాదు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి సౌసాని యాదవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజిరెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.

## కనగర్తి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు

**సూర్య ఓదెల**



పొత్క పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కనగర్తి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు ప్రారంభోత్సవానికి పెద్దపల్లి ఎసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, స్థానిక ఎస్సై దికొండ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి జి కృష్ణ మాట్లాడుతూ సీసీ కెమెరాల ప్రాముఖ్యతను గ్రామస్తులు వివరించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఆయన అన్నారు. మీకోసం పోలీసులు అనే కార్యక్రమం ద్వారా ప్రజలకు సైబర్ క్రైమ్, షీ టీం, డయల్ 100, బాల్యవివాహాలు, గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

## కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది

**సూర్య, సెంటినరీ కాలనీ**



కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. కుల గణన సర్వే రిపోర్ట్ తప్పుల తడకగా ఉందని, బీసీ లెక్కలను తక్కువ చేసి అగ్ర కులాల జనాభాను ఎక్కువ చేసి చూపించడం ఇది బీసీలను అమనిచడమేనని అన్నారు. 2014 లో బీసీలు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఉంటారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వ్యతిరేక ప్రభుత్వం అని, 2014వ సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు 21 లక్షల మంది బీసీలను తక్కువ చేసి చూపించారని, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ని చూపించడం పెద్ద కుట్ర అని, బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. బీసీ సబ్ కమిటీకి బట్టి, పొన్నం ఉండాలి కానీ, ఉత్తమ్ ఎలా ఉంటాడని ప్రశ్నించారు. సమగ్ర కుల సర్వే రిపోర్ట్ ను ప్రజల ముందు బయట పెట్టాలని, రేపు రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వే రిపోర్ట్ లను చెత్తబుట్టలో వేస్తామని అన్నారు. ఈ నెల 5న బీసీ సంఘాలు, మేధావులతో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మళ్ళీ బీహార్ తరహా లో రెండో సారి కుల గణన సర్వే చేయాలని, బీసీ కుల గణన సర్వే పై ప్రభుత్వం పున సమీక్ష చేయాలని, అలా చేయకుంటే కాంగ్రెస్కు ఇవే చివరి ఎన్నికలు అని అన్నారు.

## ఇద్దరికీ చూపు ప్రసాదించిన నేత్రదాత రాజ వీరు


**సూర్య ఓదెల**



ఓదెల మండల వార్త రిపోర్టర్ చెరుకు శంకర్ తండ్రి చెరుకు రాజ వీర్ మృతిచెందడంతో ఆయన నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి మృతుని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి నేత్రదానానికి ఒప్పించారు. హైదరాబాద్కు చెందిన ఎ ల్వీ పి టెక్నీషియన్ ప్రదీప్ కార్నియాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఇద్దరు వ్యక్తులకు చూపు ప్రసాదించిన రాజ వీరు కుటుంబ సభ్యులకు పరుగులు అభినందనలు తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశ పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ వేతన జీవులకు రూ.12 లక్షల వరకు ఇన్ కం ట్యాక్స్ కల్పించడం హర్షదాయకమన్నారు. సింగరేణి పారిశ్రామిక కార్మికులకు కూడా ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల తో పాటు వ్యవసాయ రంగానికి బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పించిందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసే విధంగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి, పార్లమెంట్ లో బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్, మచ్చగిరి రాము, మట్ట శంకర్, జంగపెల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సదయ్య, మట్ట మల్లేష్, పెద్దపల్లి శ్యామ్, పంతకానీ విశ్వతేజ, అగ్గి శ్రావణ్, చిప్పకుర్తి సాగర్, బండ రాజలింగులతో పాటు పాల్గొన్నారు.